www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 25 మంగళవారం, జూన్ 09, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



రాష్ట్రంలో పాఠశాలలను
## కుదించే కుట్ర
**- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత**

**హైదరాబాద్,జూన్ 8 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండిపడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

మిగతా2లో...

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..
# గుజరాత్‌కు గులాంగిరి

**● మెట్రో, మూసీ ప్రక్షాళనకు ఎందుకు అడ్డుకుంటున్నారు ● సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన ● రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం ● కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలపై మండిపడ్డ సిఎం రేవంత్**



**హైదరాబాద్,జూన్ 8 :** రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు ఇంకెన్నాళలు గులాంగరి చేస్తారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. మూసీ మిగతా2లో...




మోడీ పాలనతో
## చిక్కుల్లో దేశం
**- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు**
**- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం**
**- ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**

**న్యూఢిల్లీ,జూన్ 8 :** ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

మిగతా2లో...

అంగీకారం ఉన్న సంబంధాన్ని
## తప్పుపట్టలేం
**- అది వ్యక్తిత్వంపై మచ్చ కాదు : సుప్రీం వ్యాఖ్యలు**
**- అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం**




విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో
## ఘోర ప్రమాదం
**9 మంది మృతి, పలువురికి గాయాలు**
**స్టీల్‌ప్లాంట్‌లో ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ప్రమాదం**




బిహార్‌లో
## రోడ్డు ప్రమాదం..
**ముగ్గురు నెల్లూరు జిల్లా వాసులు మృతి**



**అమరావతి,జూన్ 8** తీర్థయాత్రలకు బయలు దేరిన నెల్లూరు జిల్లా వాసుల బస్సుకు ప్రమాదం జరిగి ముగ్గురు యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. లారీని ఓవర్ టేక్ చేయబోయిన యాత్రీకుల ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మృతులు హజరయ్య, వెంకటేశ్వర్లు, పద్మావతిగా గుర్తించారు.జిల్లాలోని సంగం,ఆత్మకూరు, దుత్తలూరు గ్రామాలకు చెందిన 43 మంది

మిగతా2లో...

మహిళా శక్తి మహాసభకు
# సర్వం సిద్ధం

**- మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి**
**- మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయండి**
**- రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ పిలుపు**



మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న 'మహిళా శక్తి మహాసభ'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమా నికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు. మహిళల

**హైదరాబాద్,జూన్ 8 :** తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళు ్లగా అమలు చేస్తున్న మిగతా2లో...

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

**- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం**
**- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**




**హైదరాబాద్,జూన్ 8 :**ఓటర్ల జాబితా సవరణలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ పక్రియను విజయవంతం చేసేందుకు ఫీల్డ్ స్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ పోలీస్ లు పెట్రోలింగ్ ను నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో

మిగతా2లో...

సంక్షేమ రాజ్య నిర్మాణం..
# ప్రజాప్రభుత్వ లక్ష్యం

**- తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం**
**- రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణ**
**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**



**హైదరాబాద్,జూన్ 8 :** ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు మిగతా2లో...



హోర్ముజ్ జలసంధి
## మూసివేత

**- సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం**
**- దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు**
**- కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ**

**న్యూఢిల్లీ,జూన్ 8** హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్

మిగతా2లో...

బిజెపి అధికారంలోకి వస్తే.. సింగరేణి
# కార్మికులకు కిషన్ రెడ్డి హామీ



**హైదరాబాద్,జూన్ 8 :** తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణిలో యాత్ర చేశానని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సింగరేణి ఉద్యోగుల ఇన్ కమ్ టాక్స్ మినహాయింపు చేస్తానని బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలను అడిగినా చేయలేదని, 2028లో అధికారంలోకి రాగానే ఖచ్చితంగా వారికి ఆదాయపుపన్ను మినహాయింపు ఇస్తామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో గత 12 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణికి సంబంధించి రెండేళ్లలో ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేశానని, కోలిండియాతోపాటుగా సింగరేణి ఉద్యోగస్తులకు ఇన్సూరెన్స్ పెంచామని, గతంలో 30 లక్షలు, 40 లక్షలుండే ప్రమాదబీమాను నేడు కోటి రూపాయలకు పెంచామని చెప్పుకొచ్చారు. ఓపెన్ క్యాస్ట్ మైనింగ్‌ను తగ్గించేందుకు

మిగతా2లో...

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

(మొదటి పేజీ తరువాయి)

చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు గులాంగిరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బందని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు. గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. కిషన్‌రెడ్డి డ్రామాలు ఆపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణతో మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా.. అడ్డుకుంటున్నది బీజేపీనేనని ఆగ్రహించారు. సబర్మతి అద్భుతమన్న బీజేపీ నేతలు.. మూసీ ప్రక్షాళన చేయరా అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత ఒకాయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారని విమర్శించారు. పదేళ్లపాటు కేసీఆర్, 12 ఏళ్లలో మోదీ ఏం చేశారో అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎకరం రూ. 200 కోట్లు పలుకుతున్న ప్రాంతంలో మౌలిక వసతులు అవసరమని చెప్పుకొచ్చారు.

కార్పొరేట్ ఆఫీస్‌ల మాదిరిగానే కార్పొరేషన్ ఆఫీస్ నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లక్ష ఇళు నిర్మిస్తామని తెలిపారు. ఎక్కడ నివసించేవారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ. 1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ. 161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు.

# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపున ÷నాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

# మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అదె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. ÷రిళిమవారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం

**- డిప్యూటీ కలెక్టర్ రాము నాయిక్‌పై సస్పెన్షన్ వేటు**

**హైదరాబాద్,జూన్ 8 :** తెలంగాణ రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయిక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. హౌసింగ్ బోర్డు భూముల పరిశీలన సమయంలో రాము నాయిక్ చేసిన భారీ అక్రమాలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.2 లక్షలకు పైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33. 53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయిక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు తేల్చారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలనలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను కాజేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ దందాలకు పాల్పడిన అధికారులపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# బిహార్‌లో రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు కాశీ యాత్రకు బయలు దేరారు. ఆదివారం గయ్యపుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని వారణాసికి వెళ్తుండగా ఔరంగాబాద్ జిల్లాలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో 15 మందికి గాయాలయ్యాయి. వీరిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.మరణవార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, మంత్రులు నారాయణ, ఆనం రాంనారాయణ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**విశాఖ,జూన్ 8 :** విశాఖ స్టీల్ ప్లాంట్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉక్కుకర్మాగారంలోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3, హీట్ ఎఫ్జీలో భారీ మొత్తంలో ఉక్కుద్రవం లీకవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టుగా తెలుస్తోంది. ప్రమాదంలో పది మంది తీవ్రంగా గాయపడినట్టు గా సమాచారం. కాగా మంటలు చెలరేగడంతో కార్మికులు, ఉద్యోగులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. మంటలను అదుపు చేసేందుకు స్టీల్ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు.ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. విశాఖ స్టీల్ప్లాంట్లో జరిగిన ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ఆయన అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. సహాయక చర్యల గురించి స్టీల్ ప్లాంట్ అధికారులు సీఎంకు వివరించారు. అన్నిశాఖల సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం

**న్యూఢిల్లీ,జూన్ 8** వివాహానికి ముందు పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం, వ్యక్తిత్వానికి మచ్చ కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అటువంటి సంబంధాన్ని ఆ వ్యక్తి గుణానికి మచ్చగా పరిగణించలేమని పేర్కొంది. అధికారులు మారుతున్న సామాజిక ప్రమాణాల పట్ల సున్నితంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. క్రమశిక్షణ కలిగిన బలగాల్లో రిక్రూట్‌మెంట్ సమయంలో వ్యక్తిత్వ ధృవీకరణ అనేది అంతర్భాగంగా కొనసాగుతుందని, కానీ సమకాలీన సమాజంలో వివాహ పూర్వ సంబంధాలు సర్వసాధారణమవుతున్నాయని పేర్కొంది. అందువల్ల వీటిని ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై నింద వేయడానికి సాకుగా ఉపయోగించరాదని పేర్కొంది. నేటి సమాజంలో మారుతూ వస్తున్న పరిస్థితులను అధికారులు కూడా గమనంలోకి తీసుకోవాలని కోరింది. పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థి సెలక్షన్‌ను తెలంగాణా రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు రద్దు చేసిన కేసులో ఈ రూలింగ్ వెలువడింది. సదరు అభ్యర్థి విఫలమైన ప్రేమ వల్ల తలెత్తిన క్రిమినల్ కేసులో వున్నందుకు ఆ సెలక్షన్‌ను రద్దు చేశారు. దీనిపై ఆ అభ్యర్థి చేసుకున్న అప్పీల్‌ను విచారణకు స్వీకరిస్తూ, డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. అంతకుముందు తెలంగాణా హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును పునరుద్ధరించింది.

# హోర్ముజ్ జలసంధి మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రులు మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రోలియం సహా 30 నుంచి 60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు కూడా సరిపోవచ్చన్నారు.

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పక్రియ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, కావున బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, తిరిగి వాటిని సేకరించాలని ఆయన సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ పక్రియలో పాల్గొనే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్ల పేర్లను, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా సమన్వయం చేసుకోవడానికి పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా ఎన్నికల అధికారులు సేకరించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ సర్వే పక్రియ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని డీఈఓలను ఆదేశించారు. ఈసందర్భంగా హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొనే అన్ని బీఎల్ఓలు, ఇతర అధికారులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు / డీఈఓలు, ఆయా జిల్లాల పోలీస్ కమిషనర్లు, డిప్యూటీ సీఈఓ (ఎఫ్ఏసీ), నోడల్ అధికారులు, పీఎం-ఐటీ, ఇతర సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


# బిజెపి అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులకు కిషన్ రెడ్డి హామీ

(మొదటి పేజీ తరువాయి)

అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను ప్రోత్సహిస్తున్నామని, ప్రయివేట్ మైనింగ్, కమర్షియల్ మైనింగ్ కారణంగా ఉద్యోగాలు పెరుగుతున్నాయన్నారు. కమర్షియల్ మైనింగ్ ద్వారా 800 మిలియన్ టన్నుట బొగ్గు ఉత్పత్తి జరగడంతో పాటు దానికి అనుగుణంగా ఉద్యోగాల కల్పన పెరుగుతుందని తెలిపారు.

# పట్టుదలే విజయం: ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన కందుకూరి హన్విక్











**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 08 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ బూరుగుపేట ఉమ్మడి గ్రామపంచాయతీ అయినా అనంద పూర్ గ్రామ నివాసి కందుకూరి రమేష్ సంధ్యారాణి తన కుమారుడైన కందుకూరి అన్విక్ ప్రతిభకు వయసుతో పనిలేదు, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు అని మరోసారి నిరూపించాడు చిన్నారు విద్యార్థి కందుకూరి హన్విక్. కఠినమైన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచి, విజయవాడలోని ప్రతిష్టాత్మకమైన నేతాజీ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించి తన సత్తా చాటాడు.

**అంకితభావమే విజయానికి సోపానం**

ఈ ఏడాది జనవరి 18న జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎగ్జామ్ (AISSEE)లో హన్విక్ ఎంతో ఏకాగ్రతతో పరీక్ష రాశాడు. క్రమశిక్షణ, నిరంతర సాధన, మరియు లక్ష్యం పట్ల ఉన్న అంకితభావమే హన్విక్‌ను ఈ విజయం వైపు నడిపించాయి. సైనిక్ స్కూల్‌లో ప్రవేశం పొందడం అనేది ఎంతో మంది విద్యార్థుల కల, అలాంటిది అత్యంత పోటీ ఉన్న ఈ పరీక్షలో హన్విక్ విజయం సాధించడం అభినందనీయం.

**గ్రామస్తుల హర్షాతిరేకాలు**

హన్విక్ సాధించిన ఈ ఘనవిజయం పట్ల అతని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందంలో మునిగిపోయారు. హన్విక్ ప్రతిభను చూసి గ్రామస్తులు మరియు పెద్దలు ఎంతో గర్వపడుతున్నారు. "చిన్న వయసులోనే ఇంతటి గొప్ప లక్ష్యాన్ని చేరుకోవడం మా ఊరికే గర్వకారణం. హన్విక్ భవిష్యత్తులో దేశానికి సేవ చేసే గొప్ప సైనికాధికారి కావాలని కోరుకుంటున్నాము" అని గ్రామ పెద్దలు ఆశీర్వదించారు.

**తోటి విద్యార్థులకు ఆదర్శం**

తన విజయంతో హన్విక్ తోటి విద్యార్థులకు ఒక గొప్ప మార్గదర్శిగా నిలిచాడు. కష్టపడితే సాధ్యం కానిది ఏదీ లేదని తన విజయంతో నిరూపించిన హన్విక్, నేటి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. హన్విక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి సేవ చేయాలని మనసారా కోరుకుందాం. హన్విక్‌కు అభినందనలు!

# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్ జూన్ 09 ( పీపుల్స్ న్యూస్)** కూకట్‌పల్లి నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సుధాకర్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సుధాకర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. మాజీకార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, సుధాకర్ రెడ్డి రాజకీయ, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. జన్మదిన సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని నాయకులు ఆకాంక్షించారు."

# వైద్య కళాశాలల్లో అందుబాటులోకి సీసీహెచ్ బ్లాకులు - ఇక 'ఎమర్జెన్సీ'కీ నో టెన్షన్



**హైదరాబాద్:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎమర్జెన్సీ కోసం వెళ్లే వారికి క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్ (సీసీహెచ్‌బీ) కేంద్రాలు సేవలందిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 31 వైద్య కళాశాలలకు మంజూరైన కేంద్రాలకు సంబంధించి ఐదు జిల్లాల్లో వంద శాతం పనులు పూర్తవ్వడంతో సేవలు ప్రారంభించారు. దాదాపుగా 16 ప్రాంతాల్లో భవనాలు పూర్తయ్యాయి. అయితే వైద్యారోగ్య శాఖ క్రిటికల్ కేర్? కేంద్రాలను మరికొన్నింటిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఈ సంవత్సరం చివరి వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కేంద్రాలను ప్రారంభించనున్నారు.

క్రిటికల్ కేర్ బ్లాక్? బడ్జెట్? ఎంతంటే : 'ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్' (పీఎం అభీమ్) ద్వారా క్రిటికల్ కేర్ బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని మొత్తం 31 కేంద్రాలకు గానూ 29 చోట్ల 50 పడకలతో సీసీహెచ్?బీలు ఏర్పాటవుతున్నాయి. వీటిలో హెదరాబాద్?లోని ఫీవర్? హాస్పిటల్, కొండాపూర్?లో వంద పడకలతో క్రిటికల్ కేర్ బ్లాక్ కేంద్రాలు రానున్నాయి. వంద పడకలతో రూ.40.05 కోట్లు, 50 పడకలకు రూ.23.75 కోట్ల నిధులు రానున్నాయి.డాక్టర్లు, సిబ్బంది నియామకం పూర్తిగా జరగలేదు : నల్గొండ, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్?, సంగారెడ్డి వంటి ఐదు జిల్లాల్లోని భవనాలు ప్రారంభమయ్యాయి. కానీ డాక్టర్లు, సిబ్బంది నియామకం పూర్తిస్థాయిలో జరగలేదు. నిర్మాణం పూర్తయిన తర్వాత వైద్య సిబ్బందిని నియమించాలి. దీంతో ప్రతి రోజు వందల మందికి సేవలు అందుతాయి. రాష్ట్రంలోని 23 కేంద్రాలకు పూర్తిస్థాయిలో నిధులతోపాటు మానవ వనరులు నియామకానికి సైతం పీఎం అభీమ్ కింద నిధులు వస్తాయి. మిగిలిన కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:4నిష్పత్తిలో నిధులను ఇవ్వాలి.క్రిటికల్ కేర్ బ్లాక్ ఎలా ఏర్పడ్డాయి : ఈ ఆసుపత్రులకు కొవిడ్ సమయంలో రోగులు ఎక్కువగా రావడం మొదలుపెట్టారు. పేషెంట్ల తాకిడి ఎక్కువ అవ్వడంతో పడకలు దొరికేవి కావు. దీనిపై దృష్టి పెట్టిన కే నియామకం పూర్తిస్థాయిలో జరగలేదు. నిర్మాణం పూర్తయిన తర్వాత వైద్య సిబ్బందిని నియమించాలి. దీంతో ప్రతి రోజు వందల మందికి సేవలు అందుతాయి. రాష్ట్రంలోని 23 కేంద్రాలకు పూర్తిస్థాయిలో నిధులతోపాటు మానవ వనరులు నియామకానికి సైతం పీఎం అభీమ్ కింద నిధులు వస్తాయి. మిగిలిన కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:4నిష్పత్తిలో నిధులను ఇవ్వాలి.క్రిటికల్ కేర్ బ్లాక్ ఎలా ఏర్పడ్డాయి : ఈ ఆసుపత్రులకు కొవిడ్ సమయంలో రోగులు ఎక్కువగా రావడం మొదలుపెట్టారు. పేషెంట్ల తాకిడి ఎక్కువ అవ్వడంతో పడకలు దొరికేవి కావు. దీనిపై దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం, ప్రతి జిల్లాకు క్రిటికల్ కేర్? బ్లాక్?ను మంజూరు చేసింది. జిల్లాలో ఎలాంటి విపత్కర, అత్యవసర పరిస్థితులు ఏర్పడినా చికిత్స అందించడానికి వీటిని తయారు చేశారు.ంద్ర ప్రభుత్వం, ప్రతి జిల్లాకు క్రిటికల్ కేర్? బ్లాక్?ను మంజూరు చేసింది. జిల్లాలో ఎలాంటి విపత్కర, అత్యవసర పరిస్థితులు ఏర్పడినా చికిత్స అందించడానికి వీటిని తయారు చేశారు.

క్రిటికల్ కేర్ బ్లాక్ అంటే ఏమిటి : అనారోగ్యం బాగాలేకపోయిన, అనుకోని ప్రమాదాలు జరిగిన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు క్రిటికల్ కేర్? బ్లాక్?లు ఉపయోగపడతాయి. వీటిలో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ, అత్యవసర చికిత్స అందించే విభాగం ఉంటుంది. అదే క్రిటికల్ కేర్. శ్వాసకోశ సమస్యలు, గుండె పోటు, మల్టీ - ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడానికి ఈ బ్లాక్? ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.క్రిటికల్ కేర్ బ్లాక్‌లో సౌకర్యాలు ఇలా :కేంద్రంలో ఎమర్జెన్సీ ఏరియా, ఐసోగంటలు నిరంతర పర్యవేక్షణ, అత్యవసర చికిత్స అందించే విభాగం ఉంటుంది. అదే క్రిటికల్ కేర్. లేషన్ వార్డులు, ఐసీయూ, ఆక్సిజన్ సరఫరా ఉన్న పడకలు ఉన్నాయి.వీటితో పాటు ప్రసవాలకు రెండు లేబర్ గదులు, శస్త్రచికిత్స చేసే ఆపరేషన్ థియేటర్లు, రోగులు కోలుకునేందుకు రికవరీ గదులు, పుట్టిన పిల్లల సంరక్షణకు అన్ని రకాల సదుపాయాల సౌకర్యం కల్పిస్తున్నారు.50 పడకల కేంద్రంలో ఐదుగురు స్పెషలిస్టు వైద్యులు, 12 మంది మెడికల్ ఆఫీసర్లు, దాదాపుగా 66 మంది నర్సులు, ఎలైడ్ హెల్త్ నిపుణులు, నాలుగో తరగతి ఉద్యోగులు మొత్తం 101 మంది వరకు ఉండాల్సి ఉంటుంది.

రాష్ట్రంలోని ఉన్న అన్ని కేంద్రాల్లో సేవలు ప్రారంభమైనపుడు జిల్లాలోని ప్రజలకు మెరుగైన అత్యవసర చికిత్స స్థానికంగా అందుతుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

# ఫతేనగర్‌లో తాగునీటి బోర్ల దుస్థితి

- ◆ మూడు సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యపై ముదిరాజ్ సంఘం ఆగ్రహం
- ◆ ఫతేనగర్ స్మశానవాటికలోనూ, బస్తీల్లోనూ నీటి కోసం ప్రజల అవస్థలు
- ◆ వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి



**బాలానగర్ జూన్ 09 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు, గుజరాత్ సంఘం పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఫతేనగర్ నాలా పక్కన ఉన్న ముదిరాజ్ స్మశానవాటికలో గత మూడు సంవత్సరాలుగా బోర్‌వెల్ పనిచేయకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. స్మశానవాటికలో ఎవరైనా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం స్నానం చేసేందుకు, ఇతర అవసరాలకు నీరు లేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా ఫతేనగర్‌లోని తెలుగు బస్తీలో కూడా కొన్ని సంవత్సరాలుగా బోర్‌వెల్ పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గణేష్ టెంపుల్ సమీపంలోని బోర్‌వెల్ కూడా పనిచే యకపోవడంతో బస్తీవాసులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఈ సమస్యలపై ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు, సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమని ముదిరాజ్ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మౌలిక అవసరమైన తాగునీటి సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ స్మశానవాటికలోని బోర్‌వెల్‌ను తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు తెలుగు బస్తీ, గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో పని చేయని బోర్‌వెల్‌లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. "మూడేళ్లుగా బోర్లు పనిచేయకపోయినా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రజల ప్రాథమిక అవసరాలపై నిర్లక్ష్యం వీడాలి. వెంటనే చర్యలు తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలి" అని సంఘం నాయకులు స్పష్టం చేశారు.

# హెచ్‌ఏఎల్ టౌన్‌షిప్‌లో నీటి సమస్య పరిష్కారానికి కదిలిన యూనియన్ నాయకులు

**-- వెంటనే స్పందించిన కొలను హనుమంత్ రెడ్డి**




**బాలానగర్ జూన్ 09 ( పీపుల్స్ న్యూస్)** బాలానగర్ పారిశ్రామిక వాడలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ బాలానగర్ డివిజన్ పరిధిలోని (హెచ్‌ఏఎల్ టౌన్‌షిప్)లో గత కొద్దిరోజులుగా తీవ్రమైన నీటి కొరత సమస్యపై హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ప్రముఖ కార్మిక నాయకుడు కొలను హనుమంత్ రెడ్డిని కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. హెచ్‌ఏఎల్ టౌన్‌షిప్‌లో వేలాది మంది కార్మికులు, అధికారులు, ట్రైనీలు నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల వాటర్ వర్క్స్ అధికారులు నీటి సరఫరాను తగ్గించడంతో టౌన్‌షిప్‌లో నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, రోజువారీ అవసరాలకు కూడా నీరు సరిపోక పోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ నాయకుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు కొలను హనుమంత్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. టౌన్ షిప్ లో సమస్య తీవ్రతను తెలుసుకున్న కొలను హనుమంత్ రెడ్డి వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవితో ఫోన్‌లో మాట్లాడారు. హెచ్‌ఏఎల్ టౌన్‌షిప్‌లో నీటి సరఫరాను తక్షణమే పెంచి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా యూనియన్ నాయకులు అనంతరం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవిని ప్రత్యక్షంగా కలిసి సమస్యను వివరించారు. సమస్యను పూర్తిగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని మాధవి హామీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టిన కొలను హనుమంత్ రెడ్డికి హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్‌తో పాటు పలువురు యూనియన్ నాయకులు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వం వల్లే ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మృగశిరకార్తె : చేపలకు భారీ డిమాండ్ - 200 శాతం పెరిగిన ధరలు - అయినా జోరుగా కొనుగోళ్లు



**మహబూబాబాద్ జిల్లా :** రోహిణి కార్తె ఎండలకు అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో ఊపిరి పీల్చుకుంటున్నారు. మృగశిర కార్తె అంటేనే చేపల కార్తె అనేది నానుడి. ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్? పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు.చేపల విక్రయాలతో సందడి వాతావరణం : పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్?లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది.చెరువుల వద్దే చేపల అమ్మకం : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మార్కెట్లు, రైతు బజార్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. మృగశిర కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలు తెప్పించి అమ్మారు. మార్కెట్లో మామూలు రోజుల్లో రొయ్యలు, బంగారు తీగలు కిలో రూ.160 విక్రయించే వ్యాపారులు నేడు రూ.200లకు విక్రయించారు. అదే నల్ల చేప అయితే రూ.400 చొప్పున అమ్మారు. చెరువు దగ్గర కిలోకు రూ.160కి చేపలు లభ్యమవుతుండటంతో జనం చెరువుల వద్దకే పెద్ద ఎత్తున వెళ్లి కొనుగోలు చేశారు."మా తాతల కాలం నుంచే మృగశిర కార్తెకి చేపలు తినేవారు. అప్పటి నుంచి వచ్చిన ఆనవాయితీనే ఇప్పటివరకు కొనసాగుతుంది. అందుకే ఈరోజు జనం చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఆరోగ్యంగా కూడా మంచే జరుగుతుందని నమ్మకం" - పైడయ్య, స్థానికుడుఉత్సాహం గా చేపల వేట : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురంలో మృగశిర కార్తె సందడి తెల్లవారుజామున నుంచే కనిపించింది. గ్రామంలోని 'తుర్సవారి చెరువు'లో స్థానికులు, జాలర్లు తెగ ఉత్సాహంగా చేపల వేట సాగించారు. చెరువుల నుంచి అప్పుడే పట్టిన తాజా చేపలను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. మరోవైపు కొత్తగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్లు జనంతో కిటకిటలాడాయి.మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని, కిలోల కొద్దీ చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అలాగే ప్రసిద్ధ 'పాఖాల చెరువు' నుంచి భారీ సైజు చేపలను మార్కెట్‌కు తీసుకురావడంతో జనం వాటిని కొనేందుకు అమితాసక్తి చూపారు. ధర ఎంతైనా సరే మృగశిర వేళ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ ప్రతి ఇల్లూ చేపల పులుసు, ఫ్రైలతో పాటు వివిధ రకాల ఘుమఘుమలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.పెద్దల విశ్వాసం ఇదే : సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

## తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు - జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం



**హైదరాబాద్:**తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి.తెలంగాణకు సకాలంలోనే నైరుతి : ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది.జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు జూన్ 06 ఏపీలోని రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రాకకు ముందునుంచే తెలంగాణలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్?లో వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎండ వేడికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. నైరుతి రుతుపవనాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఉంటుంది. అది ఎలా అంటే కొన్ని అంశాలను పరిశీలిస్తే మనకు లోతుగా అవగాహన వస్తుంది.వ్యవసాయ రంగానికి ఊతం : భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది.నీటి వనరుల పునరుద్ధరణ : ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది.నీటితోనే బతుకు : దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో వీడదీయలేని అనుబంధం ఉంది.ఆర్థిక వ్యవస్థకు బలం : ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహర కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి.పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి : జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్? విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.

## భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి.

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు.
- రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం.
- రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల.








**ఖమ్మం /రఘునాథపాలెం/జూన్ 8/(పీపుల్స్ న్యూస్)** భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి. పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతు లకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశు వులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయో గపడుతుం దని తెలిపారు.జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్ప నకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదల
- రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి





**ఖమ్మం /కూసుమంచి/ జూన్08/(పీపుల్స్ న్యూస్)** ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు.రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వెల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారుల కు శుభాకాంక్షలు తెలిపారు.రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు.అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలా నిర్మిస్తే బిల్లులు మంజూరు కావు - ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలను పక్కాగా అమలు చేస్తున్న ఏఐ




**రంగారెడ్డి :**ఇటీవల భద్రాద్రి జిల్లాకు చెందిన ఓ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు గృహనిర్మాణ శాఖ ఆఫీసుకు వెళ్లారు. వారి ఇంటి నిర్మాణం స్లాబ్ లెవల్ వరకు పూర్తయిందని అధికారులకు తెలిపారు. అయితే ఇంతవరకూ తమకు బిల్లులు మంజూరుకావటం లేదని అధికారులతో మొరపెట్టుకున్నారు. దీనికి ప్రధాన సమస్య సదరు లబ్ధిదారు ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టడమే అని అధికారులు సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తూ దీనిలో సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇది సులువుగా పట్టేస్తుందని, అందుకే బిల్లులు మంజూరు కావడం లేదని అధికారులు వెల్లడిచారు. దీంతో లబ్ధిదారు నిరాశతో వెనుదిరిగారు. తెలియక చేశామని అధికారులతో మొరపెట్టుకున్నా బిల్లుల మంజూరు అంశం తమ పరిధిలో లేదని అధికారులు వారికి వివరించారు.రాష్ట్రంలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొందరు లబ్ధిదారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అదే ఇప్పుడు వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. అనేక మంది లబ్ధిదారులు తెలంగాణ ప్రభుత్వం నిరదేశించిన విస్తీర్ణం కంటే అధిక స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. వారికి బిల్లులు రాగానే ప్రాథమిక నిబంధనలను గాలికొదిలేశారు. తమకు రాజకీయ నాయకుల అండదండలున్నాయని రెచ్చిపోయారు. అధికారులు తమ మాట కాదనరనే ధీమాతో ఇలా నిబంధనలకు విరుద్ధంగా విస్తీర్ణం పెంచి ఇంటి నిర్మాణ పనులు చేపట్టారనే విమర్శలు వస్తున్నాయి.ఆ ఫోటోలను ఏఐ పరిశీలించడంతో : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించేందుకు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి సందర్శిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణంలో ఉన్న గృహాల ఫొటోలను తీసి యాప్‌లో అప్?లోడ్? చేస్తారు. అయితే ఆ ఫొటోలను పరిశీలించే బాధ్యతలను ప్రభుత్వం ఈసారి కృత్రిమ మేథ (ఏఐ)కి అప్పగిస్తోంది. ఈ ఫొటోలను ఏఐ స్కాన్ చేస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి ప్రకారం నిర్మాణాలు చేపట్టిన వారిని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లను ఇది సులువుగా గుర్తిస్తోంది. ఇలాంటి నిర్మాణాలను 'అనర్హమైనవి'గా తేల్చేస్తోంది. మానవ ప్రమేయం లేకపోవటంతో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకూ లోనుకాకుండా ఇలాంటి అక్రమాలకు సులువుగా అడ్డుకట్ట వేస్తోంది. ఇదే తరహాలో ఇళ్ల నిర్మాణాల్లో అవకతవకలకు పాల్పడిన కొందరు ఏఈలను గతంలో విధుల్లో నుంచి తొలగించిన సందర్భాలూ ఉన్నాయి.150 మంది లబ్ధిదారులకు ఇదే పరిస్థితి : ఇదే రీతిలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో నిబంధనలను ఉల్లంఘించి సుమారు 150 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇంటి నిర్మాణ పనులు దాదాపు పూర్తికావొస్తున్నా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో వారిలో ఆందోళన ప్రారంభమైంది. వీరంతా తమకు రావాల్సిన నిధుల కోసం గృహనిర్మాణశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.
ప్రభుత్వమే దృష్టిపెట్టాలి : వారిలో కొందరు తెలిసి నిర్మాణపనులు చేపట్టగా, మరికొందరు ఇతరుల ప్రమేయంతో ఇళ్లను నిర్మించారు. ఇలా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడంతో వీరందరికీ బిల్లులు రావడం లేదు. పాతకాలం పద్ధతిలోనే రాజకీయ నాయకులు, అధికారుల సాయంతో పని ముగించవచ్చుననే భ్రమలో ఉన్నవారికి ఇది గుణపాఠంగా మారుతోంది. నిర్దేశించిన విస్తీర్ణం కంటే అధికంగా నిర్మించిన ఇళ్లకు బిల్లులు మంజూరు కావాలంటే ప్రభుత్వమే దృష్టిపెట్టాలి."ప్రభుత్వం ఆదేశించి నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇలాంటి ఇళ్ల నిర్మాణాలు పదుల సంఖ్యలో చేపడుతున్నారు. వాటిపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇలాంటి తప్పిదాలు చేసి అనర్హులు కావద్దు" -

# చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన హైదరాబాద్ సీపీ







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 8 (పీపుల్స్ న్యూస్) :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును ఆయన నిశితంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీపీతో పాటు అదనపు సీపీ లా అండ్ ఆర్డర్ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్, ఆర్. వెంకటేశ్వర్లు , డిసిపి సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్, కాజల్ డిసిపి ట్రాఫిక్ తదితరులు ఉన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

**- శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్**



**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, జూన్ 8 (పీపుల్స్ న్యూస్) :** చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్ స్పష్టం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో భూ వివాదం నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా గుమికూడి ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన 11 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ నెల 07న నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని ఓ స్థలంలో భూ వివాదానికి సంబంధించి 10 నుంచి 15 మంది వ్యక్తులు చట్టవ్యతిరేకంగా గుమికూడి స్థానిక ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం గచ్చిబౌలి పోలీసులకు అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, 11 మంది వ్యక్తులు చట్టవ్యతిరేక సమావేశంగా ఏర్పడి దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం ఇవ్వకుండా పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారు. దీంతో పోలీసులు తక్షణ చర్యగా వారిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విచారణలో నానక్‌రామ్‌గూడ పరిధిలోని జనచైతన్య కంపెనీకి సంబంధించిన భూ వివాదం నేపథ్యంలో ఆ కంపెనీలో పనిచేసే శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్‌లు భూ వివాదాన్ని సెటిల్ చేసేందుకు కొంతమందిని అక్కడికి పిలిపించినట్లు వెల్లడైంది. అదుపులోకి తీసుకున్న వారిలో హర్విందర్ సింగ్, సూర్జిత్ సింగ్, మేరాజ్, జగదీష్ సింగ్, హరిప్రీత్ సింగ్, సిమ్రంజిత్ సింగ్, ఉపేందర్ సింగ్, చరణ్ సింగ్, బల్వేందర్ సింగ్, మన్మీత్ సింగ్ తదితరులు ఉన్నారు. వీరిలో నలుగురు నిందితులపై గతంలో కూడా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది.ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, చట్టవ్యతిరేక సమావేశం నిర్వహించడం, ప్రజా శాంతికి భంగం కలిగించడం, అలాగే పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించినందుకు నిందితులపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 189, 132, 270 కింద కేసు నమోదు చేసి న్యాయస్థానానికి తరలించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు, చట్టవ్యతిరేక సమావేశాలు, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలను సైబరాబాద్ పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోరని హెచ్చరించారు. భూ వివాదాలు లేదా ఇతర ఆస్తి సంబంధిత సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ షురూ



**హైదరాబాద్ :** ఏటా మృగశిర కార్తె సందర్భంగా నిర్వహించే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్?లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైంది. బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదాన్ని తీసుకుంటే ఉబ్బసం, అస్తమాతో ఇతర రోగాలు నయమవుతాయని ప్రజలు విశ్వసిస్తారు. చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి తరలివచ్చారు. నిర్వాహకులు ప్రసాదం పంపిణీ కోసం పలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పూజాకార్యక్రమం అనంతరం బత్తిని కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీని ప్రారంభించారు.

35 కౌంటర్ల ద్వారా చేప ప్రసాదం పంపిణీ : గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకుని ఈసారి 35 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినట్లయితే సమస్యలు రాకుండా షెడ్లలో చేప ప్రసాదం పంపిణీ చేపట్టనున్నారు. ఇక్కడికి వచ్చే రద్దీకి తగినట్లుగా ఎక్కడా కొరత రాకుండా ఉండేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1,40,000 నాణ్యమైన కొర్రమీను చేప పిల్లలను ప్రత్యేక కౌంటర్ల వద్ద సిద్ధంగా ఉంచారు. వీటిని క్షేమంగా భక్తుల వరకు చేర్చేందుకు అధికారులు ప్రత్యేక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు ఒకేసారి తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఎలాంటి తొక్కిసలాటలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు.చివరి వ్యక్తి వరకు ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు : చేప ప్రసాద పంపిణీ కేంద్రం వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం నాంపల్లి గాంధీభవన్ వెనుక ఉన్న వేర్ హౌసింగ్ గోదాముల గేటు వద్ద 1 నుంచి 6వ నంబరు వరకు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం 1.5 లక్షల మందికి సరిపడా 5 క్వింటాళ్ల ప్రసాదం తయారు చేసినట్లుగా బత్తిని కుటుంబసభ్యులు వెల్లడించారు. చేప ప్రసాదం కోసం వచ్చే వారి సౌకర్యార్థం జేబీఎస్, ఎంజీబీఎస్, కాచిగూడ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ఉచితంగా బస్సులు నడుపుతోంది. జీహెచ్‌ఎంసీ, జలమండలి, రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ తదితర 14 ప్రభుత్వ శాఖలు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి. బత్తిని అనిరుధ్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 9 రాత్రి వరకు ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని, తర్వాత దూద్‌బౌలిలోని తమ నివాసం వద్ద మూడు రోజుల పాటు ప్రసాదం అందజేస్తామని వెల్లడించారు. చివరి వ్యక్తి వరకు చేప ప్రసాదం అందించేందుకు బత్తిని సోదరులు ప్రసాదాన్ని సిద్ధం చేశారని ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు : చేప ప్రసాదం పంపిణీ దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర పోలీసులు తెలిపారు. ఇవాళ( సోమవారం) ఉదయం 6గంటల నుంచి మంగళవారం రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. బస్సులు, వ్యాన్లలో వచ్చే వారు గాంధీభవన్, గృహకల్ప బస్టాప్‌ల నుంచి రావాలని పేర్కొన్నారు. ఆటోల్లో వచ్చే వారికి షెజాన్ హోటల్ వద్ద ప్రత్యేక అలైటింగ్ పాయింట్ ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.చేప ప్రసాద పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన సీపీ సజ్జనర్ : నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లో చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనర్ పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. షీటీమ్స్, టాస్క్?ఫోర్స్, క్రైం పార్టీ సిబ్బంది విధుల్లో ఉంటారని సజ్జనర్ తెలిపారు. అత్యవసర సేవల కోసం మెడికల్ టీమ్?లు, 5 అంబులెన్సులు సిద్ధం చేసినట్లుగా వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని, స్థానికులు రేపు రావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. చేప ప్రసాదం తగినంతగా అందుబాటులో ఉందని పుకార్లను, అపోహలను నమ్మొద్దని సీపీ సూచించారు. చేప ప్రసాదం పంపిణీకి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గుర్తు తెలియని సుమారు 80 సంవత్సరాల వృద్ధురాలు లభ్యం



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 8 (పీపుల్స్ న్యూస్) :** గుర్తు తెలియని సుమారు 80 సంవత్సరాల వృద్ధురాలు లభ్యమైన సంఘటన ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపల్లి శివారులో సర్వీస్ రోడ్ పక్కన గల దేవత గుట్ట వద్ద ఫుట్ పాత్ పై మాట్లాడలేని స్థితిలో ఉండగా ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి పఠాన్ చెరుకు తరలించి చికిత్స గురించి ఆసుపత్రి లో చేర్పించారు. ఆమె ఇప్పుడు చికిత్స పొందుతుంది కావున ఇట్టి వృద్ధురాలికి సంబందించి ఎవరైనా గుర్తుపట్టినచో ఐడిఏ బొల్లారం పోలీస్ నెంబర్ 8712656729,8712661841,ల కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేశారు.

# అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 8 (పీపుల్స్ న్యూస్) :** అదృశ్యమైన బీటెక్ విద్యార్థి బావిలో మృతదేహంతో లభ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... జగిత్యాల జిల్లాకు చెందిన అంకం రాహుల్ సైదాబాద్‌లోని లక్ష్మీకళ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ బి.టెక్ చదువుతున్నాడు. గత నెల 27న రాహుల్ తన స్నేహితుడి మోటార్ సైకిల్‌పై కాచిగూడ టూరిస్ట్ జంక్షన్ వద్దకు వచ్చాడు. అక్కడ బైక్ దిగి, తాను స్నేహితులతో కలిసి బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన రాహుల్, అప్పటి నుండి తిరిగి రాకుండా కనిపించకుండా పోయాడు. దీంతో అతని తండ్రి అంకం రాజేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించిన కాచిగూడ పోలీస్ దర్యాప్తు బృందం అన్ని కోణాల్లో ముమ్మరంగా గాలించి, ఆధారాలను సేకరించింది. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదిన దర్యాప్తు బృందానికి కీలక సమాచారం అందింది. ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఒక బావిలో గత నెల 30 వ తేదీన ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు, దీనిపై అక్కడ కేసు కూడా నమోదైనట్లు పోలీసులకు తెలిసింది. సింగరాయకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్న మృతదేహం వద్ద లభించిన వస్తువులు, ఆధారాలను పరిశీలించగా, అవి అదృశ్యమైన విద్యార్థి అంకం రాహుల్ వివరాలతో సరిపోలాయి. అయితే దీనిని మరింత ఖచ్చితంగా ధృవీకరించడానికి డిఎన్ఏ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. ఈ విషాద సమాచారాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అధికారికంగా చేరవేయడం జరిగింది. కాచిగూడ పోలీసులు కేసును తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

# రామోజీరావు ద్వితీయ వర్ధంతి - నివాళులు అర్పించిన కుటుంబసభ్యులు, సంస్థ ఉద్యోగులు



అమరం, అపూర్వం మీ చరిత. ఆ వెలుగులో మునుముందుకు సాగడమే మా భవిత' అంటూ రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకులు దివంగత రామోజీరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది నివాళులు అర్పించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని స్మృతివనంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సంస్మరణ సభలో రామోజీరావు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దారు : రామోజీరావు దివంగతాలకేగి రెండు సంవత్సరాలు పూర్తైన వేళ ఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకుంటూ అంజలి ఘటించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పించిన ఆ మహానుభావుడి వర్ధంతిని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించారు. నలుగురు నడిచే దారుల్లో కాకుండా, కొత్త మార్గాలు వెదకాలంటూ రామోజీరావు ఎప్పుడూ ఉద్యోగులు, సిబ్బందిని ప్రోత్సహించే వారని కుటుంబ సభ్యులు తెలిపారు. రామోజీ గ్రూపు సంస్థల విభాగాధిపతులు రామోజీరావు క్రమశిక్షణ, దార్శనికత, వృత్తి నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. రామోజీరావు ఏనాడూ కృషిని తప్ప అదృష్టాన్ని నమ్ముకోలేదని స్మరించుకున్నారు. సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దిన రామోజీరావు, తన బలం సిబ్బంది అని సగర్వంగా చెప్పేవారని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు.రామోజీరావు సేవలు చిరస్మరణీయం : రామోజీరావు వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ మంత్రి నారా లోకేశ్? ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు, మీడియా రంగంలో ఓ యుగకర్త, అక్షర యోధుడు రామోజీరావు అని చంద్రబాబు కొనియాడారు. ఆయన రెండో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. సామాన్య కుటుంబం నుంచి అసామాన్య శిఖరాలను అధిరోహించి మీడియాను ప్రజా చైతన్యానికి వేదికగా మలిచిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. విలువలు, క్రమశిక్షణ, నిబద్ధత, ధైర్యసాహసాలతో నడిచిన ఆయన ప్రస్థానం తరతరాలకు స్ఫూర్తి అని తెలిపారు. పత్రికారంగం అంటే వ్యాపారం కాదు సామాజిక బాధ్యత అని భావించి ఆచరించి చూపిన లమీడియా రంగంలో ఓ యుగకర్త, అక్షర యోధుడు రామోజీరావు 2వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. సామాన్య కుటుంబం నుంచి అసామాన్య శిఖరాలను అధిరోహించి, మీడియాను ప్రజా చైతన్యానికి వేదికగా మలిచిన ఆయన సేవలు చిరస్మరణీయం. విలువలు, క్రమశిక్షణ, నిబద్ధత, ధైర్యసాహసాలతో నడిచిన ఆయన ప్రస్థానం తరతరాలకు స్ఫూర్తి. పత్రికా రంగం అంటే వ్యాపారం కాదు. సామాజిక బాధ్యత అని భావించి ఆచరించి చూపిన ఆదర్శవాది రామోజీ. తెలుగు ప్రజలు గర్వించే మీడియా సంస్థలను అందించిన ఆయన స్థానం ప్రజల హృదయాల్లో శాశ్వతం. రామోజీరావు గారి కీర్తి అజరామరం. వారి వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరం స్మరించుకుందాం"

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది



**న్యూ ఢిల్లీ :** ప్రపంచ సంక్షోభం కారణంగా ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యంగా మారిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల కేంద్రం కూడా బాధపడుతోందని, అలాగే విచారం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. ఇంధన రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో విలేకరులతో జరిగిన సంభాషణలో ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.' ప్రపంచం తీవ్రమైన సంక్షోభాలతో సతమతమవుతోంది ""గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల మేము కూడా చాలా బాధపడుతున్నాం, విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ మమ్మల్ని విమర్శించే ముందు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్త పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రపంచం తీవ్రమైన సంక్షోభాల మధ్య సతమతమవుతోంది. రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయి. ఎల్‌పీజీ, పెట్రోల్/డీజిల్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సేకరణ వనరులను పెంచడానికి ప్రయత్నిస్తోంది. భారత్‌కు చాలా దూరంలో ఉన్న దేశాల నుంచి కూడా గ్యాస్, ఇంధన సేకరణ జరుగుతోంది. రవాణా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మూల ధర కూడా అధికంగా ఉంది. అలాగే 40-45 రోజుల రవాణా సమయం కారణంగా బీమా ఖర్చులు కూడా పెరిగాయి. కాబట్టి సామాన్యుల గురించి మాకూ ఆందోళన ఉంది. కానీ అదే సమయంలో గ్యాస్ ధరల పెంపు అనివార్యంగా మారింది. "--ప్రహ్లాద్ జోషి, కేంద్ర మంత్రిఅధికార పార్టీలో తీవ్ర అసంతృప్తి : ప్రహ్లాద్ జోషిఅలాగే కన్నడనాట రాజకీయాలపై కూడా ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి, వర్గపోరుతో సతమత మవుతోందని ఆరోపిం చారు. అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంత్రి రాజీనామా చేశారని, మరికొందరు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. డీకే సర్కార్ పాలన అంత సవ్యంగా లేదని ఈ పరిస్థితులే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. పెరిగిన గ్యాస్ ధరప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యయాలు పెరిగి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర సిలిండర్‌కు రూ. 29 మేర పెంచింది కేంద్ర ప్రభుత్వం. గత మూడు నెలల్లో ఎల్‌పీజీ ధర పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం కలిగి అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 7న సిలిండర్‌పై రూ. 60 పెంచింది. మళ్లీ జూన్ 7న గ్యాస్ సిలిండర్ రేటును పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. తాజా రేటు పెంపునకు ముందు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు విక్రయించే ప్రతి ఎల్‌పీజీ సిలిండర్‌పై సుమారు రూ. 703 నష్టాన్ని చవిచూస్తున్నట్లు అంచనా. గ్యాస్ రేటు పెంపును సమర్థించుకున్న కేంద్రంకాగా, వంట గ్యాస్ ధరల పెంపును సమర్థించుకుంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో అవాంతరాల తర్వాత ఎల్‌పీజీ ధర గణనీయంగా పెరిగినా ప్రపంచంలో అతి తక్కువ ధర మన దేశంలోనే ఉందని వెల్లడించింది. ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరాకు రూ.1,600కుపైగా ఖర్చవుతోందని పేర్కొంది. సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్‌తో ముడిపడి ఇది మారుతుంటుందని వెల్లడించింది. హర్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయాల వల్ల గల్ఫ్ ప్రాంతం నుంచి సరఫరా తగ్గడంతో ఫిబ్రవరి నుంచి గ్యాస్ ఈ ప్రామాణిక ధర సుమారు 46 శాతం పెరిగిందని చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల కంటే తక్కువ ధరకే భారత్‌లో వంట గ్యాస్ దొరుకుతోందని స్పష్టం చేసింది.

# రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది ఎంపీలు?



**న్యూఢిల్లీ:** తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత విభే దాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్‌తన రాజ్యసభ సభ్య త్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులు కుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతు న్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగు తోంది. టీఎంసీ సీనియర్ నేతల్లో ఒకరైన సుఖేం దు రాజీనామా అనంతరం ఆ పార్టీలో వేగంగా రాజకీయ సమీకరణలు చోటుచేసుకుం టున్నాయి. ఇందులో భాగంగా సుఖేందును 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు న్యూఢిల్లీలో కలుసుకున్నారు. టీఎంసీ చీలక వర్గంగా ఏర్పడేందుకు గల అవకాశాలపై ఎంపీలంతా చర్చించినట్టు తెలుస్తోంది. అయితే చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని చెబుతున్నారు. కేంద్ర మంత్రి, సీఎం సువేందును కలిసిన ఎంపీలకాగా, టీఎంసీకి రాజీనామా చేసిన సుఖేందు శేఖర్, మరో 11 మంది టీఎంసీ ఎంపీలు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను న్యూఢి ల్లీలో కలుసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమా చారం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సువేం దు అధికారి కూడా పాల్గొన్నారని తెలుస్తోంది. హాజరైన 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో హౌరా ఎంపీ ప్రసూన్ బెనర్జీ, బర్ధమాన్ పూర్బ ఎంపీ షర్మిలా సర్కార్, బంకురా ఎంపీ అరూప్ చక్రవర్తి, ఝార్‌గ్రామ్ ఎంపీ కలిపాడా సోరెన్, కూచ్ బెహర్ ఎంపీ జగదీష్ చంద్ర బసునియా, బరాసత్ ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్, బరాక్‌పోర్ ఎంపీ పార్థ భౌమిక్, ముధురాపూర్ ఎంపీ బాపి హల్దార్, బీర్భూమ్ ఎంపీ శతాబ్ది రాయ్, బోల్‌పూర్ ఎంపీ అసిత్ కుమర్ మల్, మేదినీపూర్ ఎంపీ జూన్ మలియా ఉన్నారు.

# ఫిలిప్పీన్స్ భూకంపం.. 15 మంది దుర్మరణం



**ఫిలిప్పీన్స్:** మిండానోవ్ ద్వీపం దక్షిణ తీరానికి కొద్ది దూరంలో సోమవారం సంభవించిన భూకంపం ప్రాణనష్టం మిగిల్చింది. 15 మంది మృతి చెందగా 200 మంది గాయాలపాలయ్యారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.1గా నమోదైనట్టు బ్లూమ్‌బర్గ్ ఒక కథనాన్ని ప్రచురించింది. అనంతరం తీవ్రతను 7.8గా సవరించారు. భూకంపం ధాటికి అక్కడ పలు భవనాలు దెబ్బతిన్నాయి. సునామీ హెచ్చరికలను కూడా జారీ చేసిన ప్రభుత్వం తీర బెంబడి ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. భూకంపం ధాటికి సముద్రంలో భారీ అలలు ఎగసిపడ్డాయి. మీటరు ఎత్తు ఉన్న అలలు మిండానోవ్ దక్షిణ తీరప్రాంతంలోకి చొచ్చుకెళ్లాయి. భూమి కంపించడంతో భవనాలు దెబ్బతిన్నాయి. పలు హైస్కూళ్లు, కళాశాలల భవనాలు దెబ్బతిన్నట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మిండానోవ్‌లో దక్షిణ తీరప్రాంత నగరం జనరల్ శాంటోస్ అధికంగా ప్రభావితమైంది. 'చాలా భవనాలు దెబ్బతిన్నాయి. కొన్ని కూలిపోయాయి. నష్టం ఏ మేరకు జరిగిందో ఇంకా మాకు తెలియదు. ప్రస్తుతం క్షతగాత్రులను కాపాడేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాము' అని జనరల్ శాంటోస్ నగర పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. అలాబెల్ టౌన్‌లోని ఒక పోలీస్ స్టేషన్ పాక్షికంగా దెబ్బతింది. ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న వారికి కాపాడేందుకు ప్రభుత్వం సహాయక చర్యలను చేపడుతోంది. ద్వీపకల్ప దేశమైన ఫిలిప్పీన్స్‌లో దాదాపు 7,641 ద్వీపాలు ఉన్నాయి. వీటిని మూడు గ్రూపులుగా వర్గీకరిస్తారు. ఉత్తరాన లుజోన్ గ్రూపు, మధ్యలో విసాయస్ గ్రూపు, దక్షిణా మిండానోవ్ గ్రూపు ద్వీపాలు ఉంటాయి.

# ఇండియా కూటమి మీటింగ్ వేళ కీలక పరిణామం





**న్యూ ఢిల్లీ :** కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వ విధానాలపై బల మైన ప్రజా పోరాటాలు చేయాలన్న అజెండాతో విపక్ష ఇండియా కూటమి సోమవారం దిల్లీలో సమావేశం కానున్న వేళ కీలక పరిణామం జరిగింది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకున్న పోస్టర్లు దిల్లీలోని పలు కూడళ్లలో వెలిశాయి. రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్‌సీపీ (ఎస్‌సీపీ) అధినేత శరద్ పవార్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, డీఎంకే నాయకుడు ఉదయనిధి స్టాలిన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ పోస్టర్లలో కనిపించాయి. కాగా, ఇండియా కూటమి ఐక్యతపై అనుమా నాలు వస్తున్న వేళ ఈ పరిణామం చోటు చేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్‌పై డీఎంకే ఫైర్తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తర్వాత డీఎంకేకు గుడ్‌బై చెప్పి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే)తో కాంగ్రెస్ చేతులు కలిపింది. దీంతో డీఎంకేతో ఉన్న తన సుదీర్ఘ బంధాన్ని తెంచుకుంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశానికి డీఎంకే హాజరుకావట్లేదు. ఈ క్రమంలో హస్తం పార్టీపై డీఎంకే నాయకుడు టీకేఎస్ ఎలాంగోవన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కారణంగా మరిన్ని పార్టీలు ఇండియా బ్లాక్ నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్‌ను విశ్వసనీయత లేని పార్టీగా అభివర్ణించారు. డీఎంకే కార్యకర్తలు కాంగ్రెస్‌పై అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ విశ్వసనీయత లేని పార్టీ""ఇండియా కూటమి సమావేశం కోసం కాంగ్రెస్ పిలుస్తోంది. డీఎంకేతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసి హస్తం పార్టీ టీవీకేతో చేతులు కలిపింది. కాంగ్రెస్ పార్టీ తమ విధేయతను టీవీకే వైపునకు మార్చుకుంది. రాబోయే స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికలలో తమిళనాడు లో ఇండియా కూటమితో కాకుండా టీవీకేతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించింది. అలాంటప్పుడు డీఎంకే కార్యకర్తలు మమ్మల్ని ఇండియా కూటమి సమావేశానికి ఎలా హాజరు కానిస్తారు?. అందుకే మేము ఆ సమావేశానికి హాజరుకావడం లేదు. హస్తం పార్టీ వల్ల ప్రభావితమైన ప్రతి పార్టీ దానిపై దాడి చేస్తుంది. ఆప్ సమావేశానికి హాజరుకావడం లేదని విన్నాను. లాలూ ప్రసాద్, ఇతరులు ఏం నిర్ణయిస్తారో చూద్దాం. కాంగ్రెస్ తన విధేయతను మార్చుకుంటోంది. వాళ్లు అలా ఎలా చేయగలరు?. కాంగ్రెస్ నేతలు తమను తాము ఇండియా బ్లాక్ నాయకులుగా చెప్పుకుంటున్నారు. కానీ ఇండియా కూటమిలో లేని ఒక పార్టీకి (టీవీకేని ఉద్దేశించి) తమ విధేయతను ప్రకటించారు. చాలా పార్టీలు ఇండియా కూటమి నుంచి వైదొలుగుతాయి. ఇదే నా అంచనా. ఎందుకంటే కాంగ్రెస్ విశ్వసనీయత లేని పార్టీగా మారింది. "-- టీకేఎస్ ఎలాంగోవన్, డీఎంకే నాయకుడుదిల్లీ వేదికగా ఇండియా బ్లాక్ మీటింగ్దేశ రాజధాని దిల్లీలోని కానిస్టిట్యూషనల్ క్లబ్ వేదికగా సోమవారం ఇండియా కూటమి సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌కు ఇండియా కూటమి నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, టీఎంసీ నుంచి మమతా బెనర్జీ, ఎస్‌పీ నుంచి అఖిలేశ్ యాదవ్, ఆర్‌జేడీ తరఫున తేజస్వీ యాదవ్ తదితరులు హాజరుకానున్నారు. ఈ ఇండియా బ్లాక్ భేటీకి 'ఇండియా జన్ బంధన్' అని నామకరణం చేశామని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తెలిపారు. ఈ మీటింగ్‌కు 23 పార్టీలు హాజరుకానున్నాయని ఆదివారం ప్రకటించారు. విపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉన్నాయని వెల్లడించారు. కొన్ని పార్టీలు అనివార్య కారణాలతో భేటీకి గైర్హాజరవుతున్నప్పటికీ మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలను వ్యతిరేకిస్తున్నాయని స్పష్టం చేశారు. అయితే ఈ భేటీకి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ దూరంగా ఉండనున్నాయి. కాగా, కేరళలో వామపక్షాలు బీజేపీతో కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన ఆరోపణలపై సీపీఎం మండిపడింది. అయితే తమ పార్టీ తరఫున ఇండియా కూటమి సమావేశానికి ఎంపీ జాన్ బ్రిట్టాస్ హాజరవుతారని తెలిపింది.

# నేపాల్ సరిహద్దుల్లో టీఎంసీ కీలక నేత జహంగీర్ ఖాన్ అరెస్ట్



**కోల్‌కతా, జూన్ 8:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కలవరం సృష్టించిన తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత జహంగీర్ ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత కొన్ని రోజులుగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్న ఆయన్ను పశ్చిమ బెంగాల్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సోమవారం తెల్లవారుజామున వ్యూహాత్మంగా అదుపులోకి తీసుకుంది. దేశం దాటి పారి పోయేందుకు ప్రయత్నిస్తుండగా నేపాల్ సరిహద్దు ప్రాంతంలో నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఎస్టీఎఫ్ అధికారులు ఆయన ఆట కట్టించారు. జహంగీర్ ఖాన్‌పై బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా ఫాల్తా పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 క్రిమినల్ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు (ఫీ×=ం) నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, భూఅక్రమణలు, మహిళలను వేధించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. తనపై నమోదైన వరుస కేసుల్లో పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని జహంగీర్ ఖాన్ గతంలో కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. మే 18న కోర్టు ఆయనకు తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ, తాజాగా ఆ రక్షణను న్యాయస్థానం ఉపసంహరించుకుంది. కేవలం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయనో, లేదా దీని వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందనే పిటిషనర్ వాదనల ఆధారంగా క్రిమినల్ కేసుల్లో రక్షణను పొడిగించలేమని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ఖాన్ లాయర్ వాదన: మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే తన క్లయింట్‌పై కావాలనే వరుస కేసులు పెట్టారని, ఇదంతా రాజకీయ పగతో జరుగుతున్న వేధింపులని జహంగీర్ ఖాన్ తరఫు సీనియర్ న్యాయవాది కిషోర్ దత్తా కోర్టులో వాదించారు. ప్రభుత్వ లాయర్ కౌంటర్: అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ ఈ వాదనను గట్టిగా వ్యతిరేకించారు. మే 21న ఫాల్తా నియోజకవర్గంలో జరిగిన రీ-పోలింగ్‌లో ఖాన్ పాల్గొనేందుకు మాత్రమే గతంలో కోర్టు రక్షణ ఇచ్చిందని, మే 24న ఫలితాలు కూడా వచ్చేసినందున ఇక ఆ ప్రొటెక్షన్‌ను పొడిగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మమతా బెనర్జీకి షాక్.. నామినేషన్ ఉపసంహరణ:కాగా, ఫాల్తా అసెం బ్లీ నియోజకవర్గ రీ-పోలింగ్ సమయంలో బెంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గట్టి షాక్ ఇస్తూ జహంగీర్ ఖాన్ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఫాల్తా ప్రాంత ప్రజల సంక్షేమం కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో ఆయన ప్రకటించారు. 'నేను ఫాల్తా బిడ్డను. ఇక్కడ ప్రశాంతత, అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాను. మన ముఖ్యమంత్రి సువేందు అధికారి ఫాల్తా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తున్నారు. అందుకే నేను ఈ రీ-పోలింగ్ రేస్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను' అని జహంగీర్ ఖాన్ పేర్కొనడం గమనార్హం. బీజేపీ ఒత్తిడే కారణమన్న టీఎంసీ:జహంగీర్ ఖాన్ నామినేషన్ ఉపసంహరణపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. బీజేపీ ప్రభుత్వం తమ నేతలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చిందని, టీఎంసీ పార్టీ కార్యాలయాలపై దాడులకు తెగబడి భయభ్రాంతులకు గురిచేయడం వల్లే ఖాన్ ఎన్నికల నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆరోపించింది. ఏదేమైనా, కోర్టు రక్షణ కోల్పోయిన కొద్దిరోజులకే ఈ కీలక నేత నేపాల్ బోర్డర్‌లో ఎస్టీఎఫ్ చేతికి చిక్కడం ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం



**న్యూఢిల్లీ, జూన్ 08:** ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆది వారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమా నాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో విమానాల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం సుమారు 4:40 గంటల ప్రాంతంలో టెర్మినల్-2 సమీపంలోని విమా నాల పార్కింగ్ బేల వద్ద ఈ సంఘటన జరిగిం ది. అంతవరకూ సాధారణంగా ఉన్న వాతావరణం నిమిషాల వ్యవధిలోనే మారిపో యింది. అకస్మాత్తుగా వీచిన భారీ గాలులు, తుపాను దాటికి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన స్టెప్స్ లాడర్ విమ నాలపైకి దూసుకెళ్లింది. చూస్తుండగానే పార్క్ చేసి ఉన్న ఎయిర్‌బస్ ఏ320 విమానాలను ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన వీడి యోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# సీఎం విజయ్‌కు చెక్ పెట్టిన ప్రజ్ఞానంద.



**చెన్నై:** నార్వే చెస్ టైటిల్ గెలిచిన గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద.. అదే ఊపులో ఉన్నారు. తమిళ నాడు సీఎం విజయ్‌ని కూడా ప్రజ్ఞానంద లో ఓడించారు. నార్వే టైటిల్ గెలిచిన సందర్భంగా సీఎం విజయ్‌ని ఆ రాష్ట్ర సెక్రటేరియేట్‌లో ప్రజ్ఞానంద కలిశారు. ఆ సమయంలో ఇద్దరూ కాసేపు సరదాగా చెస్ ఆడారు. అయితే కేవలం కొన్ని ఎత్తుల్లోనే సీఎం విజయ్‌కు గ్రాండ్‌మాస్టర్ చెక్ పెట్టేశారు. చెస్ స్టార్ ప్రజ్ఞానందకు 50 లక్షల ప్రత్యేక నజరానా సీఎం అందజేశారు. అయితే సీఎం విజయ్ చెస్ ఆడిన తీరును ప్రజ్ఞానంద మెచ్చుకున్నారు. సీఎంతో చెస్ ఆడడం అద్భుతమైన అనుభూతిని ఇచ్చిందన్నాడు. విజయ్, ప్రజ్ఞానంద చెస్ ఆడిన విలువల్స్‌ను రిలీజ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నగదు పురస్కారం తనలో ప్రేరణ ఇస్తోందన్నారు. సీఎం విజయ్ చెస్ ఆడుతారన్న సంగతి తనకు తెలియదని, చెస్ బోర్డు తెమ్మన్నారని, టేబుల్‌పై చెస్ ఆడామని ప్రజ్ఞానంద తెలిపారు. తన స్నేహితులతో కలిసి చెస్ ఆడేవాడినని సీఎం విజయ్ చెప్పినట్లు తెలిపారు. గేమ్ నేనే గెలిచినా, సీఎం బాగా ఆడారని అన్నాడు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు



**న్యూ ఢిల్లీ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆం దోళనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చ రించారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగి నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 13లోగా మంత్రి పదవి నుంచి తప్పుకోకపోతే పలు రాష్ట్రాలు, నగరాల్లో ప్రత్యక్షంగా పర్యటించి నిరసనలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఇటీవల దిల్లీలోని జంతర్‌మం తర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన అనంతరం ఉద్యమాన్ని మరింత విస్తరించే దిశగా పార్టీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం విడుదల చేసిన వీడియో సందేశంలో దీప్కే తన భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిరసనలకు సిద్ధం"జూన్ 13 వరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే ఉద్యమాన్ని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్తామని ఇప్పటికే చెప్పాను. ఆ దిశగా ఇప్పుడు చర్యలు ప్రారంభిస్తున్నాం. మంత్రి పదవి నుంచి తప్పుకోకపోతే నేను స్వయంగా వివిధ రాష్ట్రాలు, నగరాలకు వెళ్లి నిరసనలు చేపడతాను. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నందుకు ఆయన బాధ్యత వహించాల్సిందే" అని దీప్కే పేర్కొన్నారు. ఆయన ప్రకారం, రాష్ట్రాల స్థాయిలో చేపట్టే నిరసనల తర్వాత కూడా కేంద్రం స్పందించకపోతే మరోసారి జాతీయ స్థాయి ఉద్యమం నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థుల ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి దిల్లీలో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు వెల్లడించారు.' రాజీనామా చేసే వరకు ఆగం'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని దీప్కే స్పష్టం చేశారు. 'ఒక కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింది. అందుకే మంత్రి నైతిక బాధ్యత తీసుకుని పదవి నుంచి తప్పుకోవాలి. రాజీనామా జరిగే వరకు మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు' అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్, నేపాల్ ఉద్యమాలతో పోలిక వద్దుఇటీవల పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్‌లో యువత ఆధ్వర్యంలో జరిగిన నిరసనల గురించి విలేకరులు ప్రశ్నించగా దీప్కే స్పందించారు. తమ ఉద్యమాన్ని ఆ దేశాల్లో జరిగిన పరిణామాలతో పోల్చడం సరికాదన్నారు. 'భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. ఇక్కడ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా ప్రస్తావించే అవకాశాలు ఉన్నాయి. కొందరు మా ఉద్యమాన్ని బంగ్లాదేశ్, నేపాల్ ఘటనలతో పోలుస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేము దేశంలో అశాంతి సృష్టించాలనుకోవడం లేదు' అని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన పూర్తిగా శాంతియుతంగా జరిగిందని, దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా నుంచి వీధి ఉద్యమంగా!

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా !

ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్పమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేందప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు



యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లలు ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీలు, స్కూళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

# నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రసీ**


**పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు**

**న్యూఢిల్లీ,జూన్8:** మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీకేజీ ముఠాలు చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యలు చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తులు క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశం కూడా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణులు, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకూ ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు. క్వశ్చన్ పేపర్ల బాక్సులకు హైటెక్ జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల బయోమెట్రిక్ గుర్తింపును పకడ్బందీగా పరిశీలిస్తారు. రీ-ఎగ్జామ్‌కు ముందు సోషల్ మీడియాలో నకిలీ పేపర్లు అమ్ముతూ విద్యార్థులను మోసం చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు.. మరోవైపు సైబర్ విభాగాన్ని రంగంలోకి దించారు. గతంలో జరిగిన తప్పుల కారణంగా పరీక్ష రద్దయినందున, ఈ రీ-టెస్ట్ కోసం హాజరయ్యే విద్యార్థుల నుంచి ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయడం లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దీనికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా పరీక్షకు సిద్ధం కావాలని




ఎన్టీఏ కోరింది. మరో రెండు వారాల్లో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జరగనుంది. పేపర్ లీక్ ఆరోపణలతో ఇప్పటికే ఓసారి పరీక్షను రద్దు చేయడంతో రీ-టెస్ట్ నిర్వహణ విషయంలో ఎన్‌టీఏ అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. పేపర్ తయారీ దశ నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ యూజీ పేపర్ తయారుచేసిన నిపుణులు, పర్యవేక్షకులు, ట్రాన్స్‌లేటర్లు సహా ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ ప్రస్తుతం అత్యంత భద్రత కలిగిన రహస్య ప్రాంతంలో ఉంచినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీరిపై భద్రతా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంచారని తెలిపాయి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచీలు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలేవీ వీరికి అందుబాటులో ఉంచలేదట. కేవలం అనుమతి పొందిన సిబ్బందికి మాత్రమే ఈ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయ్యేంతవరకు వీరు ఈ లాక్‌డౌన్‌లోనే ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. పేపర్ తయారీ నుంచి ప్రింటింగ్, ప్యాకేజింగ్, స్టోరేజీ, రవాణా, పంపిణీ వరకు అన్ని దశల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేస్తున్నారు. పేపర్ రవాణా కోసం వాయుసేన విమానాలను వినియోగించనున్నారు. ఇదిలాఉండగా.. రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. దీన్ని ఎన్‌టీఏ తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. జూన్ 21న దేశవ్యాప్తంగా 551 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 వరకు నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ జరగనుంది.

# ఆశాజనకంగా నైరుతి విస్తరణ



## పలు ప్రాంతాల్లో తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,జూన్8:** నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నాయి. దీనిప్రభావంతో చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణ లోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఓ మోస్తరు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పశ్చిమ-దక్షిణ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈనెల 10వతేదీ వరకు హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. నాలుగు రోజులు నగరంలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, యాదాద్రి -భువనగిరి జిల్లాల్లో మోస్తరు వర్షా లు కురిసినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వనపర్తి జిల్లా ఏదుల మండలంలో అత్యధికంగా 5.08 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూరులో 4.73 సెంటీమీటర్లు, చౌదాపూర్‌లో 3.58, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 4.06, రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.44, వనపర్తి జిల్లా రేవెల్లిలో 3.38, పన్గల్‌లో 2.72, జోగులాంబ గద్వాల జిల్లా అ లంపూర్‌లో 2.56, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2.48సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు




**- 24 క్యారెట్ల ధర .1,51,690కు చేరిక**

**న్యూఢిల్లీ,జూన్8:** గత వారమంతా తగ్గిన బంగారం ధరలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ.1000 మేర తగ్గింది. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,690కు పడిపోయింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధరలో రూ.1,040ల మేర కోత పడింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి కూడా రూ.950ల మేర తగ్గి రూ.1,39,050కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రూ.2.7 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,490గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,700గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రూ.1,51,690ల వద్ద కొనసాగుతుండగా 22 క్యారెట్ల పసిడి రూ.1,39,050ల వద్ద ట్రేడవుతోంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ.1,51,840గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,39,200గా ఉంది. వివిధ నగరాల్లో కిలో వెండి ధర రూ.2.6 లక్షల నుంచి రూ.2.7 లక్షల మధ్య కొనసాగుతోంది.

# సత్యనారాయణ వ్రతం- ఈ నియమాలు పాటిస్తే అష్టైశ్వర్యాలు ఖాయం!

సాధారణంగా కొత్తగా పెళ్లైన వధూవరులచేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించడం సంప్రదాయం. అలాగే నూతన గృహప్రవేశం సమయంలో కూడా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం ఆచారం. అలా కాకుండా ఒక నియమం ప్రకారం ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిస్తే అనేక కష్టనష్టాల నుంచి ఉపశమనం లభిస్తుందని శాస్త్రవచనం. ఈ కథనంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను తెలుసుకుందాం.



**అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం**

జీవితంలో ఎంత ప్రయత్నించినా ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, తలపెట్టిన పనుల్లో ఆటంకాలు, వివాహ ప్రయత్నాలు కలిసి రాకపోవడం, అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆస్థి తగాదాలు, కోర్టు సమస్యలు ఇలా సమస్య ఏదైనా దానికి పరిష్కారం ఒక్కటే అని పురాణాలు చెబుతున్నాయి. అదే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వస్తుంది. 'శ్రీ సత్యనారాయణ స్వామి' వ్రతాన్ని పౌర్ణమి రోజున ఆచరించడం వల్ల విశేషమైన ఫలితాలు కలుగుతాయనేది మహర్షుల మాట. మరి ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఎన్ని మాసాలు ఆచరించాలి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**సత్యనారాయణ స్వామి వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?**

ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వచ్చినప్పటికీ ఒక నియమానుసారం ఏడాది పాటు ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించాలనుకునే వారు వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి ప్రారంభించడం మంచిది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి కాబట్టి ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం సకల శుభప్రదమని స్కంద పురాణంలో వివరించి ఉంది.

**సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత**

శ్రీ మహావిష్ణువును సత్య స్వరూపుడిగా ఆరాధించే అత్యంత పవిత్రమైన పూజ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్య సిద్ధి కలుగుతాయని, సత్యం పలికే అలవాటు పెరుగుతుందని నమ్మకం. ముఖ్యంగా నూతన గృహప్రవేశం, వివాహం, ఇతర శుభకార్యాల సమయంలో ఈ వ్రతం చేయడం హిందూ సాంప్రదాయంలో చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వైశాఖ పౌర్ణమి, కార్తీక పౌర్ణమి, మాఘ పౌర్ణమి రోజుల్లో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఇతర మాసాల్లో పున్నమి రోజుల్లో చేసిన దానికన్నా కోటిరెట్ల అధిక ఫలం లభిస్తుందని మహర్షులు చెబుతారు.

**సత్యమే దైవం**

సత్యనారాయణ స్వామి వ్రతం సత్యం, ధర్మంయొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. "సత్యమేవ జయతే" అన్న వేద వాక్యానికి అనుగుణంగా, సత్యాన్ని ఆశ్రయించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది.

**అష్టైశ్వర్య సిద్ధి**

ప్రతి పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

**కష్టాలు తొలగిపోవడం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఒక ఏడాది పాటు ప్రతి మాసంలో వచ్చే పున్నమి రోజు ఆచరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు, దరిద్రం తొలగిపోతాయని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

**వ్రత విధానం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడానికి ముందుగా ఒక పీటపై బియ్యం పోసి దానిపై శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్టించుకోవాలి. ముందుగా దీపారాధన చేసి పసుపు గణపతిని పూజించాలి. అనంతరం అష్టోత్తర శతనామాలతో సత్యనారాయణుని పూజించాలి.

**కథా శ్రవణం**

సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమైన అంశం కథా శ్రవణం. ఈ వ్రతంలో మొత్తం 5 కథలు ఉంటాయి. ఈ కథలన్నీ సత్యాన్ని పాటించడం ఎంత గొప్పదో వివరిస్తాయి. భగవంతునికైనా సరే ఇచ్చిన మాట తప్పకూడదన్న సత్యాన్ని చెబుతూ, మాట తప్పితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వ్రతమాహత్యం తెలుపుతుంది. వ్రతంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ఈ 5 కథలు వినాలి. సత్యం, రుజువర్తనం ద్వారా సకల శుభాలు, ఐశ్వర్యాలు ఎలా పొందవచ్చో ఈ కథలు మనకు తెలుపుతాయి.

**ప్రసాద మహత్యం**

సత్యనారాయణ స్వామి వ్రతానికి ఎంత మహత్యం ఉందో, ఈ వ్రతంలో స్వామికి నివేదించే ప్రసాదానికి కూడా అంతే మహిమ ఉంది. అసలు సత్యనారాయణ స్వామి వ్రతం మొత్తం చేసుకుని ప్రసాదం స్వీకరించక పోవడం కానీ, ప్రసాదాన్ని చులకన చేయడం కానీ చేస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో వ్రత కథలో వివరించి ఉంటుంది. రవ్వ, పంచదారాలతో చేసే శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం రుచి శుచిలోనే కాదు మహిమలో కూడా ఉన్నతమైనది. అందుకే సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అడిగి మరీ తీసుకోవాలి శాస్త్రం చెబుతోంది. సత్యనారాయణ స్వామి వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సత్యాన్ని ఆచరిస్తూ, కష్టాలను తొలగించమని భగవంతుని శరణు వేడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందే అద్భుతమైన మార్గం. అందువలన పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని వదులుకోకూడదు. ఈ పౌర్ణమి రోజు మనం కూడా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిద్దాం. సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఒకే గర్భాలయంలో రెండు శివలింగాలు- ఒక్కసారి దర్శిస్తే నాగ, కేతు దోషాలు తొలగడం ఖాయం!

తెలుగు రాష్ట్రాల్లో పరమ శివుడు వెలసిన దివ్యక్షేత్రాలు ఎన్నో ఉన్నాయి. సాధారణంగా దేవాలయాలు స్వయంభువు ఆలయాలు, ఋషి ప్రతిష్ఠిత ఆలయాలు, మానవ ప్రతిష్ఠిత ఆలయాలు అని మూడు విధాలుగా ఉంటాయి. వీటిలో మానవ ప్రతిష్ఠిత ఆలయాల కంటే ఋషి ప్రతిష్ఠిత ఆలయాలు గొప్పవని, ఋషి ప్రతిష్ఠిత ఆలయాల కంటే స్వయంభువు ఆలయాలు అత్యున్నతమైనవని ఆగమ శాస్త్రం చెబుతోంది. ఈ క్రమంలో ఇటు స్వయంభువు లింగంతో పాటు ఋషి ప్రతిష్ఠిత లింగం కూడా ఒకే ఆలయంలో కొలువైన ఓ మహిమా న్వితమె గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



**ఒకే గర్భాలయంలో రెండు శివలింగాలు**

పరమేశ్వరుడు లింగరూపంలో స్వయంభువుగా ప్రకటితమైన ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ఉన్నాయి. అలాంటి వాటిల్లో ఇటు చారిత్రకంగా, అటు పౌరాణికంగా ప్రసిద్ధి చెందిన పల్నాడు జిల్లా బెల్లం కొండ మండల కేంద్రమైన బెల్లం కొండ గ్రామంలో వెలసిన శ్రీ గంగా పార్వతి సమేత గౌతమేశ్వర నాగేశ్వర స్వామి దేవస్థానం ఎంతో మహిమాన్వితమైన దేవస్థానం. ఇక్కడ ఒకే గర్భాలయంలో స్వయంభువు లింగం, మహర్షి లింగం కొలువై ఉండటం విశేషం. గౌతమ మహర్షి ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**ఆలయ స్థల పురాణం**

పూర్వం కరవు కాటకాలు సంభవించినప్పుడు ప్రాణులకు ఆహారం దొరకక ఇబ్బంది పడుతున్న సమయంలో గౌతమ మహర్షి తన తపోశక్తితో పంటలు పండించి తన భార్య అహల్యతో కలిసి ఎంతోమందికి అన్నదానం చేశారు. ఈ విధంగా గౌతమ మహర్షి కీర్తి వ్యాపించడం సహించలేని కొంతమంది అసూయ పరులైన ఋషులు గౌతముని పొలాల్లోకి ఒక గోవును విడిచి పెడతారు. ఆ గోవు పంటలు పాడు చేస్తుంటే గౌతమ మహర్షి ఒక దర్భతో దానిని అదిలిస్తాడు. ఈ స్వల్ప కారణానికే ఆ గోవు మరణిస్తుంది. ఆ గోవు మరణించడం గిట్టనివారు పన్నిన పన్నాగమే!

**గౌతముని దేశ సంచారం**

జరిగిన దానికి గౌతమ మహర్షి ఎంతో చింతించి గోహత్య పాతకాన్ని పోగొట్టుకోవడానికి అనేక ప్రదేశాల్లో తపస్సులు చేసి, శివలింగాలను ప్రతిష్ఠించినట్లుగా పురాణ గ్రంథాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో గౌతమ మహాముని బెల్లంకొండలో కూడా తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందుకే గర్భాలయంలో వెలసి ఉన్న ఋషి ప్రతిష్ఠిత లింగానికి గౌతమేశ్వరుడు అని అంటారు. ఈ రకంగా ఋషి ప్రతిష్ఠితమైన ఈ శివలింగం భక్తులచే పూజలందుకుంటుండగా ఒక సంఘటన జరిగింది.

**స్వయంభువుగా వెలసిన శివుడు**

సుమారు 120 సంవత్సరాల క్రితం ఒకానొక పుణ్యతిథి రోజు బ్రాహ్మీ ముహూర్తంలో పరమేశ్వరుడు బెల్లంకొండ గ్రామంలోని 11 మందికి ఏకకాలంలో స్వప్నంలో సాక్షాత్కరించి గౌతమేశ్వరుని ఆలయానికి ఈశాన్యభాగంలో నాగజెముడు గుట్టల్లో దేవతలచే పూజలందుకున్న ం కలిగి ఉన్న సాలగ్రామ శివలింగం సర్పం రక్షణలో ఉందని, దానిని వెలికి తీసి గౌతమేశ్వర లింగానికి తూర్పు భాగంలో ప్రతిష్ఠించమని శివుడు వారిని ఆదేశించాడు. అలాగే ఆ శివలింగానికి 'నాగేశ్వర లింగం' అనే పేరును కూడా పరమేశ్వరుడే సూచించినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది.

**ఇందుకే మహిమాన్వితం**

ఒకే ఆలయంలో ఇటు స్వయంభువు లింగం, అటు ఋషి ప్రతిష్ఠిత లింగం రెండూ వెలసి ఉండటం చేత ఈ ఆలయం అత్యంత మహిమాన్వితమైనదని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**బ్రహ్మసూత్రం విశేషం**

సాధారణ శివాలయాలు కన్నా బ్రహ్మసూత్రం ఉన్న దేవాలయాలు దర్శించి, అభిషేకాలు, అర్చనలు నిర్వహించడం వలన మామూలు ఆలయాలలో చేసే పూజల కన్నా కోటిరెట్ల అధిక ఫలితం లభిస్తుందని శివపురాణంలో వివరించి ఉంది. నిజానికి బ్రహ్మసూత్ర శోభితమైన శివాలయాన్ని దర్శించాలంటే పూర్వజన్మల పుణ్యఫలం ఉండాలని శాస్త్రం చెబుతోంది.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో గౌతమేశ్వరుడు, నాగేశ్వర లింగాన్ని కూడా భక్తులు దర్శించుకోవచ్చు. ఆలయ ప్రాంగణంలో గంగా, పార్వతి దేవి ఆలయాలు కూడా వెలసి ఉన్నాయి.

నాగ సర్ప దోషాలు తొలగించే దివ్యక్షేత్రం

బిల పర్వత మూలంలో ఆవిర్భవించి గౌతమేశ్వర, నాగేశ్వర నామాలతో జంట లింగాల రూపంలో పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలోని పరమేశ్వరుని మనస్ఫూర్తిగా పూజిస్తే విద్య, ఆరోగ్యం, వివాహం, ఐశ్వర్యం వంటి అభీష్టాలను నెరవేరుస్తాడని ప్రతీతి. కేతు గ్రహ దోషంతో పాటు, నాగదోషం ఉన్నవారు నాగేశ్వర లింగాన్ని పూజించడం ద్వారా కళత్ర దోషాలు తొలగుతాయని విశ్వాసం. అలాగే అవివాహితులు ఈ స్వామిని పూజిస్తే యోగ్యులైన వారితో శీఘ్రంగా వివాహం జరుగుతుందని, సంతానం లేనివారు పూజిస్తే సత్సంతానం కలుగుతుందని నమ్మకం.

# దేవతలకు శక్తి ప్రసాదించిన సాగరం- మనిషికి నేర్పే విలువలు ఇవే

: ప్రకృతి ప్రసాదించిన అద్భుతాల్లో సముద్రం ఒకటి. అనంతత్వం, సహనం, స్థితప్రజ్ఞత, వినయం వంటి ఎన్నో గొప్ప జీవన విలువలను సాగరం మనకు నేర్పిస్తుంది. జూన్ 8, సోమవారం ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భం సముద్రం అందించే ఆధ్యాత్మిక, నైతిక సందేశాల గురించి తెలుసుకుందాం.

మహా ప్రళయ కాలంలో కూడా అంతరించకుండా ఉండేది సముద్రం ఒక్కటే! నిజానికి ప్రళయకాలంలో సృష్టి మొత్తం సముద్రగర్భంలో మునిగి పోతుంది. ఏదైనా అంతుచిక్కని విషయం గురించి చెప్పేటప్పుడు సముద్రంతో పోల్చడం ఆనవాయితీ! ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పరమాత్మ స్వరూపమే! ప్రకృతి ప్రసాదించిన అద్భుతాల్లో సముద్రం కూడా ఒకటి.



**విలువలు నేర్పే సముద్రం**

హిందూ సంప్రదాయంలో పుణ్య తిథులలో, పవిత్ర పర్వదినాల్లో, సంక్రమణ దినాల్లో సముద్ర స్నానం చేయాలని శాస్త్రం చెబుతోంది. సముద్ర స్నానం ద్వారా పవిత్రత తో పాటు సముద్రం నుంచి ఎంతో గ్రహించవచ్చు. సముద్రం భౌతికంగా రత్నమాణిక్యాలనే కాదు, అంతకంటే గొప్పవైన విలువలు నేర్పిస్తుంది. గ్రహించే మనసే ఉండాలి కానీ సముద్రంలోని ప్రతి బిందువు ఒక పాఠం నేర్పిస్తుంది. ఆధ్యాత్మిక సాధకులు సముద్రం నుంచి ఏమి నేర్చుకోవచ్చు? ఎలా నేర్చుకోవచ్చో చూద్దాం.

**గొప్ప గురువు**

సముద్రం తీరాన కొంతసేపు నిలబడి అలాగే చూస్తుంటే ఎన్నో విషయాలు అవగతమవుతాయి. సముద్రం మనకు ఎన్నో నేర్పుతుంది. తీరం నుంచి చూస్తే సముద్రంలోని నిధి నిక్షేపాలు గోచరించవు. ఇందుకోసం లోతైన విశ్లేషణ చేయాల్సి ఉంటుంది. అలాగే, పరమాత్మ గురించి తెలుసు కోవాలంటే ఆధ్యాత్మిక లోతులను చూడాల్సిందే!

**అనంత తత్వానికి ప్రతీక**

సముద్రం అనంత తత్వానికి ప్రతీక! సాగరంలో నిరంతరం అలలు వస్తూ, పోతున్నట్లే మన మనసులు కూడా ఎప్పుడు ఆలోచనలనే అలలు నిరంతరం కల్లోలం సృష్టిస్తూ ఉంటాయి. అయితే సాగరం మధ్యలోకి వెళ్ళినప్పుడు ఎలాంటి అలలు లేకుండా ప్రశాంతంగా ఉంటుంది. అలాగే స్థిరమైన బుద్ధితో ప్రయాణిస్తే మనసులోని అలజడి కూడా తగ్గి ప్రశాంతంగా మారుతుంది.

**సాగర గొప్పతనాన్ని చాటిన మన పురాణాలు**

మన పురాణాలలో సాగరం గొప్పతనం గురించి మహర్షులు ఎంతో గొప్పగా వివరించారు. వాల్మీకి రామాయణం ప్రకారం హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు బయలుదేరే ముందు మహోన్నతమైన సముద్రం ముందు తాను అల్పుడునని, ఈ సాగరాన్ని దాటడం తన తరం కాదని భావించాడు. కానీ ఎప్పుడైతే రామనామాన్ని జపించాడో వెంటనే హనుమలో నిద్రాణమై ఉన్న దివ్యశక్తి జాగృతమై అవలీలగా సముద్రాన్ని దాటేశాడు. సంసారం కూడా ఒక సాగరమని అంటారు. మనలో భక్తి, విశ్వాసం అనే శక్తులను జాగృతం చేయడం ద్వారా సంసార సాగరాన్ని అవలీలగా దాటవచ్చని ఈ సంఘటన తెలియజేస్తుంది.

**దేవతలకు శక్తి ప్రసాదించిన సాగరం**

ఒకానొక సమయంలో దేవతలు తమ శక్తులను కోల్పోగా, శ్రీ మహావిష్ణువు సూచన మేరకు అమృతాన్ని సాధించడం కోసం క్షీరసాగరాన్ని మథించారు. మంధర పర్వతాన్ని కవ్వంగా, వాసుకిని అల్లెత్రాడుగా చేసుకుని మథించడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఉన్నతమైన మంధర పర్వతం సముద్రంలో మునిగి పోతుంటే శ్రీ మహావిష్ణువు కూరా ఈ క్రమంలో ఉన్నతమైన మంధర పర్వతం ఈ క్రమంలో ఉన్నతమైన మంధర పర్వతం ౄవతారంలో మంధర పర్వతాన్ని తన వీపుపై మోసి, ఌ అమృతోత్పాదనలో సహాయం చేశాడు.

**హాలాహలం**

సాగర మథనంలో తొలుత హాలాహలం పుట్టగా సర్వమంగళాదేవి సూచన మేరకు పరమేశ్వరుడు ఆ గరళాన్ని స్వీకరించాడు. తన కడుపులో ఉన్న సకల భువనాలకు ఆ గరళం వలన అపాయం కలగకుండా తన కంఠంలోనే గరళాన్ని ఆపివేసి శివుడు గరళకంఠుడయ్యాడు.

**అద్భుత వస్తువులు**

క్షీరసాగర మథనంలో ఐరావతం, కామధేనువు, శ్రీ మహాలక్ష్మి, కల్పవృక్షం, ఉచ్చైశ్రవం, చంద్రుడు ఉద్భవించారు. చివరకు ధన్వంతరి అమృత కలశంతో ఉద్భవించాడు.

**క్షీరసాగర మథనంలో ధర్మసూక్ష్మం**

మన మనసు కూడా సాగరం వంటిదే! మనలో కూడా రాగద్వేషాలు, కోపతాపాలు, శాంతి, సహనం, ప్రేమ అన్ని ఉంటాయి. మనసు అనే ఈ సాగరాన్ని ఆధ్యాత్మికత అనే కవ్వంతో మథించి, అంతర్మథనంతో ప్రయత్నిస్తే చెడును అధిగమించి మంచి వైపు ప్రయాణించవచ్చు. క్షీరసాగర మథనం నుంచి మనం నేర్చుకోవాల్సిన ధర్మసూక్ష్మం ఇదే!

**వినయమే భూషణం**

అనంత సాగరగర్భంలో విలువైన రత్నమాణిక్యాలు ఉంటాయి. ఎన్నో పుణ్య నదులు నిరంతరం సముద్రంలో కలుస్తూ ఉంటాయి. ఇదంతా నా గొప్పే అని సముద్రం ఎన్నడూ పొంగిపోలేదు. మానవుడు కూడా ఆశామోహాలకు చలించకుండా సముద్రం వలే స్థిరంగా, ప్రశాంతంగా ఉండాలని శ్రీకృష్ణుడు భగవద్గీతలో తెలిపాడు.

స్థితప్రజ్ఞతకల్లోల కడలిలో నిరంతరం ఎన్నో ఆటుపోట్లు వస్తుంటాయి. తుపాన్లు, అలజడులు సర్వసాధారణం. కానీ ఎన్ని వచ్చినా సముద్రం చలించకుండా గంభీరంగా ఉంటుంది. అలాగే మనిషి కూడా సుఖాలు వచ్చినప్పుడు పొంగిఎ ోకుండా, కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోకుండా ఎల్లప్పుడూ ఒకేలా స్థితప్రజ్ఞతతో ఉండాలి.

**సాగర సంగమమే జీవన పరమావధి**

నదులన్నీ ప్రవహించి, ప్రవహించి సముద్రంలో కలిసినట్లే జీవాత్మ కూడా ఎన్ని జన్మలెత్తినా చివరకు పరమాత్మను చేరాల్సిందే! పరమాత్మలో లీనం కావడానికి జీవికి దొరికే అరుదైన అవకాశమే మానవ జన్మ! ఇతర జన్మలో చేయలేని పుణ్యకార్యాలు, తీర్థయాత్ర సందర్శనలు మానవ జన్మలో చేయవచ్చు. తద్వారా పరమాత్మలో లీనమై జీవన్ముక్తిని పొందవచ్చు. ఈ సముద్ర దినోత్సవం రోజు సముద్రం వలే గంభీరంగా, ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిద్దాం. శుభం భూయాత్!

**ముఖ్య గమనిక :** పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# కోర్టుకు చేరిన ఎలాన్ మస్క్ - సామ్ ఆల్ట్‌మన్ వివాదం- ఏం జరిగిందంటే?




ఎలాన్ మస్క్, సామ్ ఆల్ట్‌మన్‌ల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కోర్టుకు చేరింది. ఏప్రిల్ 28, 2026న అమెరికాలోని ఓక్‌ల్యాండ్‌లో ఉన్న ఫెడరల్ కోర్టులో ఈ దావా విచారణ ప్రారంభమైంది. ఇందులో మస్క్ తన మాజీ సంస్థ అయిన ఓపెన్‌ఏఐపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

2015లో ఈ సంస్థకు పునాది వేసింది తానేనని మస్క్ పేర్కొన్నారు. వాస్తవానికి, ఆరంభ నిధులను సమకూర్చడమే కాకుండా, సంస్థకు పేరును సూచించి, పలువురు కీలక వ్యక్తులను బృందంలోకి తీసుకువచ్చింది కూడా తానేనని తెలిపారు. ఇంకా ఓపెన్?ఏఐ పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగానే కొనసాగాలని ఉద్దేశంతో తాను సుమారు వి38 మిలియన్లు విరాళంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత కంపెనీ తన వైఖరిని మార్చుకుందని ఆరోపించారు. "ఓపెన్?ఏఐ పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. ఏ ఒక్క వ్యక్తి లేదా కార్పొరేషన్ ప్రయోజనం కోసం కాకుండా, యావత్ మానవాళి ప్రయోజనం కోసం కృత్రిమ మేధస్సును అభివృద్ధి చేశాం. మొదట్లో ప్రతి ఒక్కరూ దీనిపై అంగీకరించారు. అయితే 2019లో లాభాపేక్షతో కూడిన ఒక విభాగం ఏర్పాటైంది. ఇది మైక్రోసాఫ్ట్ వంటి ప్రధాన కార్పొరేషన్ల నుంచి బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది" అని మస్క్ అంటున్నారు. ముఖ్యంగా సామ్ ఆల్ట్‌మన్, గ్రెగ్ బ్రాక్‌మన్ కంపెనీ లక్ష్యానికి ద్రోహం చేశారని, వ్యక్తిగత లాభాల కోసం ఈ స్వచ్ఛంద సంస్థను దోచుకున్నారని మస్క్ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వి150 బిలియన్లకు పైగా నష్టపరిహారాన్ని కోరారు. ఈ నిధులను చట్టబద్ధంగా ఓపెన్?ఏఐ స్వచ్ఛంద విభాగానికి కేటాయించాలని అన్నారు. అదనంగా, ఆల్ట్‌మన్, బ్రాక్‌మన్‌లను తమ పదవుల నుంచి తొలగించాలని, కంపెనీని తిరిగి లాభాపేక్ష లేని సంస్థగా పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. 'మస్క్ సీఈవో కావాలనుకున్నారు': మస్క్ సాక్ష్యం ఇస్తున్న సమయంలో కోర్టులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒక స్వచ్ఛంద సంస్థను దోచుకోవడాన్ని సహిస్తే, యునైటెడ్ స్టేట్స్‌లోని మొత్తం స్వచ్ఛంద సేవా వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని ఆయన వాదించారు. దీనికి ప్రతిస్పందనగా, ఓపెన్‌ఏఐ తరఫు న్యాయవాది, మస్క్ స్వయంగా నియంత్రణను చేజిక్కించుకుని సీఈవో కావాలని ప్రయత్నించారని, అది జరగకపోవడంతో ఆయన ఈ దావా వేశారని ఎదురు వాదించారు. ఏఐ భద్రత విషయంలో మస్క్‌కు నిజంగా చిత్తశుద్ధి లేదని, కేవలం తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడమే ఆయన అసలు లక్ష్యమని ఆరోపించారు. మరోవైపు సోషల్ మీడియాలో తమ వ్యాఖ్యల తీవ్రతను తగ్గించుకోవాలని న్యాయమూర్తి గొంజాలెజ్ రోజర్స్ ఇరు పక్షాలకు సూచించారు. ఓపెన్?ఏఐలో భారీ పెట్టుబడి పెట్టినందున, మైక్రోసాఫ్ట్? కూడా ఇందులో పరోక్షంగా ఇరుక్కుంది. ఈ కేసు కేవలం ఇద్దరు ప్రముఖ వ్యాపారవేత్తల మధ్య పోరాటం మాత్రమే కాదు; ఇది మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశ్రమ భవిష్యత్తుపై ప్రభావం చూపగలదు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ పై అపోహ వద్దు: సర్పంచ్ పగడాల

**- వి.హెచ్.ఎస్.ఎన్.సి సమావేశం నిర్వహణ**



**దమ్మపేట, జూన్ 8:** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం, హెచ్.పీ.వీ వ్యాక్సిన్ పై అపోహ వద్దు - సర్పంచ్ పగడాలదమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ సమావేశంను సోమవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ అధ్యక్ష తన నిర్వహించారు. త్రాగు నీరు, పారిశుధ్యం, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు, హెచ్.పి.వి వ్యాక్సిన్, క్షయ వ్యాధి, కాన్పు కాన్పు మధ్య గ్యాప్, అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న సేవల పనితీరు తదితర అంశాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ హెచ్.పీ.వీ వైరస్ వ్యాక్సిన్ పై అపోహలు పెట్టుకోవద్దని 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యగా మన పిల్లల భవిష్యత్తు కోసం అందిస్తుంది అన్నారు. హెచ్పీవీ వ్యాక్సిన్ మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారిస్తుందని తెలిపారు. సుఖ ప్రసవం కోసం స్థానిక పీ.హెచ్.సీ లో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి అన్నారు. మొదటి కాన్పు అయ్యి రెండో బిడ్డ కాన్పు గ్యాప్ మూడు సంవత్సరాలు ఉండాలని అన్నారు. తక్కువ సమయంలో రెండోసారి గర్భం దాల్చితే అది తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది అన్నారు. కాపర్ టి, లూప్ అని పిలిచే గర్భ నిరోధకం అనేది పిల్స్ వాడడం కంటే లూప్ వేయించు కోవడమే చాలా మంచిది అని తెలియజేశారు. క్షయ వ్యాధి అనేది గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి. టీబీ అనేది రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నవారికి. హెచ్.ఐ.వి / ఎయిడ్స్, షుగర్ ఉన్నవారికి, పోషకాహార లోపం ఉన్నవారికి. టీబీ రోగులతో ఎక్కువ కాలం సన్నిహితంగా గడిపే వారికి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున రెండు వారాలు కన్నా ఎక్కువ దగ్గే వారు టెస్ట్ చేయించుకొని జాగ్రత్త పడాలి అన్నారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వస్తది కనుక పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, పసుమర్తి కుసుమాంబ, అంగన్వాడీ టీచర్లు గోళ్ళ సీతారావమ్మ, బి. రమణ, మంగాదేవి, అలివేలు, విజయ, ,విజయలక్ష్మి, ఆశాలు రజని, వరలక్ష్మి, సంధ్య, సమ్మక్క రమాదేవి, నారాయణమ్మ, గ్రామస్తులు దాసరోజు రామబ్రహ్మం, వనమాల సూరిబాబు, శంకరవర అయ్యప్ప, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డి ఈ క్లాస్ యాప్ ని ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు

- లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎం ఎల్ ఏ మెచ్చా
- విద్యార్థులకు,నిరుద్యోగులకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది
- మంచి విజన్ ఉన్న నాయకుడు రాకేష్ రెడ్డి



**కొత్తగూడెం, జూన్ 8:** చక్రవర్తి ఈ - క్లాసురూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ - క్లాస్ యాప్ " లాంచ్ కార్యక్రమం కొత్తగూడెం క్లబ్,రైటర్ బస్తీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర (ముఖ్యఅతిథిగా) అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ ,బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, మరియు జిల్లా నాయకులతో కలిసి పాల్గొని యాప్ ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని.ఈ యాప్ ను రూపొందించిన చక్రవర్తి ఈ - క్లాసురూమ్ వారికి మరియు కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డి కి జిల్లా యువత తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఎలాంటి పదవులు లేకుండానే రాకేష్ రెడ్డి యువతకోసం ఇంత పని చేస్తున్నారు అంటే..భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిని గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి గా గెలిపించుకుంటే మరింత బలంగా నిలబడుతారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వారి వెంట బోయినపల్లి సుధాకర్ రావు,దారా బాబు, సర్పంచ్లు ప్రవీణ్ ప్రకాశ్, కోడెం కృష్ణవేణి,శ్రవణ్,జూపల్లి రమణరావు,సంక ప్రసాద్,కాసాని చంద్ర మోహన్,డా.భూక్యా ప్రసాద్,నల్లమోతు వెంకట నారాయణ, జ జ్జురపు శ్రీరామ్ మూర్తి,కలపాల బాబురావు,తగరం జగన్నాథం,సంపూర్ణ,భూపతి శ్రీను, లక్ష్మణ్ రావు,చాలా రాంబాబు,పుల్లారావు,మండవ సత్య,సురేష్ రెడ్డి,మద్దెల నరసింహ రావు,గోపినాథ్,చిన్నా రెడ్డి,వడ్డే సత్యం,వడ్డేపల్లి వెంటకేశ్వరరావు,పానుగంటి రావుల్,శ్రీను,అంజనేయులు,తగరం హరి,ఆనంద్,బన్ను,అమీర్,ధర్మ తదితరులు ఉన్నారు.

# ఇంగ్లీష్ గ్రామర్‌లో సరికొత్త విప్లవం.. ప్రొఫెసర్లలా బోధిస్తున్న ప్రైమరీ స్కూల్ పిల్లలు!





**హైదరాబాద్:** ప్రభుత్వ ప్రైమరి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో రెండుసార్లు ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్స్, పీ.హెచ్.డీ ఇంగ్లీషు విద్యార్థులతో సంభాషణ జరిపి 108 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రను తిరగ రాసిన 3,4,5 తరగతి విద్యార్థులు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మాత్రమే కాదు ఇండియాతో పాటు ప్రపంచంలో ఎవరితోనైనా ఇంగ్లీష్ బేసిక్స్ తో పోటీ పడతామని ఛాలెంజ్ చేస్తున్న 3,4,5 తరగతుల విద్యార్థులు. నర్సరీ నుండి పీ.జీ వరకు ఉన్న ఏ పుస్తకము లోనైనా ఉన్న ఏ నిర్మాణం నైనా గుర్తించ గలుగుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులు ఇండియాలో 3 టెన్స్ లు మాత్రమే బోధిస్తారు కానీ ఈ 3,4,5 విద్యార్థులు 4 టెన్స్ లు నేర్చుకొని ఒక పేరాను సానుకూల, ప్రశ్నిశీచే, ప్రతికూల ప్రశ్నల తో 600 పేరాలను అతి సునాయాసంగా రాయగలరు, చదవగలరు .ఏ టెన్స్ లో నైనా ఒక వాక్యం ను ఇస్తే ఉప యోగించి సుమారుగా 5,376 వాక్యాలను ఉదాహరణకు అనుకూల ప్రశ్నిశీచే మరియు ప్రతికూల ప్రశ్నిశీచే వాటిని ఆగకుండా, తడబడకుండా ఒక్క తప్పులేకుండా రాయగలరు, చెప్పగలరు. ఈ విద్యార్థులు సృష్టించె మరొక ప్రపంచ రికార్డు ఏమి అంటే 1872 ప్రశ్నలను ఉపయోగించగలరు అది కేవలం ఈ క్రింది ప్రశ్నలను ఉపయోగించి1. వాళ్ళు సరైన అర్థముతో చెప్పడం చెప్పక పోవడం తరువాత సంగతి కానీ చాలా వాక్యాలు నిర్మాణశీ చేయగలరు. ఇంగ్లిష్ లో ఉన్న ఇవన్నీ కూడా అవ లీలగా ఆచార్యుల లాగ మరియు రచయితల వలె ఏమాత్రం తడబడ కుండా చెప్ప గలరు. ఇంకో ఆశ్చర్యకర విషయం ఏమి టంటే వారికి కొద్ది పాటి ఫోనెటిక్ అక్షర పరిజ్ఞానం కూడా తెలుసు. ఇంగ్లీషు లో ఉన్న అత్యంత కఠినమై వ్యాకరణశీ డైరెక్టు అండ్ ఇన్ డైరెక్టు స్పీచ్ వాడుకలో ఉన్న 9 నియమాలను ఉపయోగించి ఈ విద్యార్థులు 1300 ప్రశ్నలను ఏక కాలం లో రాయ ంగలరు , చెప్పగలరు అంతే కాదు 1300 జవాబులు కూడా ఇవ్వ గలరు.గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ అధికారుల అనుమతితో మూడు గవర్నమెంట్ పాఠశాలలలో పని చేస్తూ ఈ విద్యార్థులను యూనివర్సిటీ స్థాయి వరకు తీసుకురావడం జరిగింది ప్రభుత్వం అనుమతిస్తే నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ నుంచి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలో ఈ పద్ధతులను ఉపయోగించి 70, 80 సంవత్సరాల నుండి విద్యాభివృద్ధి జరిగింది ఒక ఎత్తు ఇకనుంచి ఈ పద్ధతుల జరిగే ఒకటి అని నిరూపించుట కోసం అహర్నిశలు కృషి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని కర్నాటి సురేంద్ర బాబు అన్నారు.

## అన్నదాత ఆత్మగానం మంజుల పత్తిపాటి



**జూన్ 8:**
కష్టాల కడలిలో కరిగే రైతన్న..!కన్నీటి కాలువలో కలిసే రైతన్న..!
కొనుగోలు కేంద్రాల్లో కాచే నిరీక్షణ..!కడగండ్ల వానలకు చెదిరే ఆకాంక్షణ..!రైతే రాజు అన్నారు రైతన్నా..!గిట్టుబాటు ధరను నిర్ణయించలేని స్థితిలో నీవెన్నన్నా..!పచ్చని పొలాల వెనుక నీ త్యాగ గాథను ఎవరు గమనిం చారు..?ప్రతి గింజలో దాగిన నీ జీవన వ్యథను ఎవరు విన్నారు..?
దేశానికి వెన్నెముకవైన రైతన్నా..!నీ చిరునవ్వు పూసే ఆ రోజుకైఎదు ుచూస్తున్న కాలమన్నా ..!
రచన: మంజుల పత్తిపాటిమాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## జనగణన యాత్ర నా అనుభవాల కవిత అ(జీ)జ్ కి బాత్



**హైదరాబాద్ జూన్ 8:** జనగణన ముగింపు దశకు చేరిన వేళ,జీవిత పుస్తకంలో కొత్త అధ్యాయం తెరచిన వేళ...ఇంటింటికీ అడుగులు వేసి, మనసులను తట్టినప్పుడు, మనుషుల కథలతో నా హృదయం నిండిపోయింది.నూట అరవై కుటుంబాల గడపలు దాటి,నూట అరవై జీవిత గాథలను విన్నాను.2011 తర్వాత మరోసారి దక్కిన ఈ అవకాశం,సమాజాన్ని దగ్గరగా చూసే అదృష్టంగా నిలిచింది.ఎవరి ఇంటికెళ్లినా ఒక కథ ఎదురైంది,ఎవరి మాట విన్నా ఒక వేదన వినిపించింది.కొన్ని దృశ్యాలు కన్నీటి చుక్కలై జారగా,మరికొన్ని ఆలోచనల అలలై మనసును తాకాయి.ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల ముఖాల్లో,కాలం రాసిన బాధల గీతలు కనిపించాయి.అరవై, డెబ్బై ఏళ్ల వయసులోనూతమ పనులు తామే చేసుకుంటూ సాగుతున్న జీవన యానంచూసిన క్షణంలో హృదయం భారమైంది.ప్రభుత్వం అందించిన పెన్షన్ ఎంతో మందికిజీవనాధారమై నిలిచిన దృశ్యాలు కనబడ్డాయి.ఆ చేయూత మరింత పెరిగితే బాగుంటుందనేమౌన ప్రార్థన మనసులో మొలకెత్తింది.పేదరికం ఉన్నా ఆశల వెలుగు ఆరిపోలేదు,ఇళ్లు ఉన్నా సౌకర్యాల కొరత కనిపించింది.శిథిలావస్థలో నిలిచిన గోడలు ఎన్నో,
బతుకుబండిని లాగుతున్న చేతులు మరెన్నో.గ్రామమంతా తిరిగి చూసినప్పుడు,కూలి రేట్లలో కొంత ఆశ కనిపించింది.కానీ మద్యం అనే మహమ్మారి మాత్రంఎన్నో కుటుంబాల ఆనందాలను చిదిమేసినట్లు అనిపించింది.త్రాగునీటి సమస్య పెద్దగా కనిపించలేదు,గ్యాస్ పొయ్యి ప్రతి ఇంటికీ చేరింది.సాంకేతిక యుగం అడుగులతో పాటుఫోన్ సౌకర్యం కూడా దాదాపు అందరికీ అందింది.ఈ కొద్ది రోజుల ప్రయాణం నాకు నేర్పింది ఒక్కటే గణాంకాల్లో కనిపించని మనుషుల కథలే నిజమైన సంపద అని.సంఖ్యలు కేవలం లెక్కలు మాత్రమే,వాటి వెనుక ఉన్న జీవితాలే అసలు వాస్తవం.జనగణన నాకు కేవలం విధి నిర్వహణ కాదు,సమాజాన్ని అర్థం చేసుకునే జీవన పాఠశాల.ప్రజల నవ్వులు, కన్నీళ్లు, ఆశలు, ఆవేదనలునా హృదయంలో చెరగని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. జనగణన యాత్రలో నా మనోగతం ఎం.డి.అబ్దుల్ అజీజ్ చిలుకోడు డోర్నకల్ మండలంమహబూబాబాద్ జిల్లా


## ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులకు ఘన సన్మానం



**ఇల్లందు న్యూస్ :-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో యల్లందు యునైటెడ్ పాస్టర్స్ చర్చెస్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం పాస్టర్స్ కమిటీ నాయకుడు తిమోతి పాస్టర్ ఇల్లందు 12వ వార్డు కౌన్సిలర్ రంప రమ్య జాన్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు ప్రజా సేవలో, ముఖ్యంగా ఇల్లందు పట్టణ అభివృద్ధికి చేస్తున్న విశేష కృషిని కొనియాడుతూ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.సన్మాన కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, సంఘ నాయకులు పాల్గొని చైర్‌పర్సన్ దంపతులకు అభినందనలు తెలిపారు.
పట్టణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బాబురావు, ప్రసాద్, అశోక్, రమేష్ పాల్, పాల్ దినకరన్, జాన్సన్, సుధాకర్, వై యంసి, పీఫ్ సభ్యులు ఇతర సంఘ ప్రతినిధులు పాల్గొని చైర్‌పర్సన్ దంపతుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ సభ్యులు, చర్చి ప్రతినిధులు, సంఘ నాయకులు మరియు పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

# హార్మోన్ల అసమతుల్యత వల్ల మహిళల్లో ఎలాంటి సమస్యలు వస్తాయి.. ఏం చేయాలి..

మొటిమలను చాలామంది కేవలం చర్మ సమస్యగా మాత్రమే భావిస్తారు. అయితే ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం, మొటిమలకు కారణం కేవలం చర్మంపై పేరుకుపోయే నూనె, దుమ్ము లేదా తగని సౌందర్య ఉత్పత్తులు మాత్రమే కావు. రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులు, ఇన్సులిన్ నిరోధకత, హార్మోన్ల అసమతుల్యత కూడా మొటిమల సమస్య వెనుక కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా పీసీవోఎస్ (ప్రస్తుతం పీఎంఓఎస్ అని కూడా పిలుస్తున్నారు) వంటి సమస్యలతో బాధపడే మహిళల్లో ఈ సంబంధం మరింత స్పష్టంగా కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. పీఎంఓఎస్ కేవలం సంతానోత్పత్తి వ్యవస్థకు సంబంధించిన సమస్య మాత్రమే కాకుండా, ఇది ప్రధానంగా జీవక్రియలకు సంబంధించిన రుగ్మతగా మారింది. ఈ పరిస్థితిలో శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడంతో రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తి అధికమై హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావంగా మొటిమలు, అధిక జిడ్డు చర్మం, అసమాన నెలసరి చక్రాలు వంటి సమస్యలు కనిపిస్తాయి.ఈ ఆహారాల వల్ల సమస్యలు..అధిక గ్లైసెమిక్ సూచిక కలిగిన ఆహారాలు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు, శీతల పానీయాలను తరచూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ స్థాయిలు కూడా పెరిగి హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఈ పరిస్థితి చర్మంలో అధిక నూనె ఉత్పత్తికి దారితీసి రంధ్రాలు మూసుకుపోవడంతో మొటిమలు ఏర్పడే అవకాశం పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తరచూ పెరగడం వల్ల ఇన్సులిన్‌తోపాటు ఇన్‌సులిన్ లైక్ గ్రోత్ ఫ్యాక్టర్-1 స్థాయిలు కూడా ప్రభావితమవుతాయి. ఇవి మొటిమల అభివృద్ధికి దోహదపడే ప్రధాన కారకాలుగా ఉన్నాయి. ముఖ్యంగా దవడ ప్రాంతం, గడ్డం చుట్టూ పదేపదే వచ్చే మొటిమలు హార్మోన్ల మార్పులకు సంకేతంగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. హార్మోన్లతోపాటు పేగుల ఆరోగ్యం, ఒత్తిడి, నిద్ర నాణ్యత, శరీరంలోని



వాపు పరిస్థితులు కూడా ఇన్సులిన్ నియంత్రణపై ప్రభావం చూపుతాయి. పేగులలోని సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతింటే శరీరంలో వాపు పెరగడం, ఇన్సులిన్ సున్నితత్వం తగ్గడం, అదనపు హార్మోన్లను శరీరం తొలగించే సామర్థ్యం తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి.జీవనశైలి మార్పులు అవసరం..మొటిమల చికిత్సను కేవలం ఫేస్‌వాష్‌లు, క్రీములు లేదా చర్మ సంరక్షణ ఉత్పత్తులకే పరిమితం చేయకూడదు. సమస్యకు మూలమైన జీవక్రియల లోపాలు, హార్మోన్ల అసమతుల్యతను కూడా గుర్తించి వాటిపై దృష్టి పెట్టడం కూడా అవసరం. దీర్ఘకాలికంగా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచాలంటే కొన్ని జీవనశైలి మార్పులు కీలకంగా ఉంటాయి. భోజనంలో పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చడం, రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచే ఆహారాలను తగ్గించడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రించడం, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వంటి చర్యలు ప్రయోజనకరంగా ఉంటాయి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు ప్రత్యేక పోషకాహార మద్దతు కూడా తీసుకోవచ్చు. మొటిమలు పదేపదే వస్తుండటం కేవలం సౌందర్య సమస్యగా కాకుండా శరీరంలో జరుగుతున్న అంతర్గత మార్పులకు సంకేతంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల దీర్ఘకాలంగా మొటిమలతో సూచిస్తున్నారు.

# దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- కేసులపై నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసిన ప్రజాసంఘాల నాయకులు



**పరిగి జూన్ 9 :** అధికార పార్టీ నాయకులు పోలీసుల అండదండలతో దళితులు, గిరిజనులపై పెరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, భూ ఆక్రమణ ప్రయత్నాలు, కుల వివక్ష, చూపుతున్నా. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసులు నమోదైనప్పటికీ నిందితులను అరెస్టు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీస్ అధికారులపై నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా, కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . వెంకటయ్య,ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బుస్సా చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ...పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 100లో భూమి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న గిరిజన రైతు ఆంగోత్ గణేష్, ఇతర రైతుల భూముల్లోకి అక్రమంగా ప్రవేశించి, కులం పేరుతో దూషించడం, పంటలను ధ్వంసం చేయడం, నీటి పైపులను పగులగొట్టడం వంటి ఘటనలపై కేసులు నమోదు అయినప్పటికీ ప్రధాన నిందితులు కలిమోద్దీన్, జమీర్, హబీబ్‌లను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తుంది. నిందితులపై గతంలో కూడా అనేక క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. బాధితుడు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో నేషనల్ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకున్న తరువాతే కేసు నమోదు చేశారంటూ వారు మండిపడ్డారు. పూడూరు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తీర్మాలపూర్ రమేష్‌పై పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మౌనిక్ రెడ్డి, లు కులం పేరుతో దూషించి దాడి చేసిన ఘటనలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ నేటి వరకు నిందితులను అరెస్ట్ చేయలేదు. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారు. మరో నిందితుడు రవికాంత్ రెడ్డి ఈ కేసులో నిందితుడుగా ఉన్న అతన్ని పై కేసు నమోదు చెయ్యడం లేదని పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.దౌల్తాబాద్ మండలం గోకాఫస్లాబాద్ గ్రామానికి చెందిన దళిత మహిళ జుట్టు వెంకటమ్మ ఆమె భర్తపై కులం పేరుతో దూషించి దాడి చేసిన ఈదప్ప, నరేష్, గణేష్‌లపై కూడా తక్షణ చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు రక్షణ కల్పించాల్సిన కొందరు పోలీసులు స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు లోనై నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా చన్‌గోముల్, దౌల్తాబాద్, పోలీస్ స్టేషన్, ల పరిధిలో బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా, కేసుల విచారణలో జాప్యం చేయడం, నిందితుల అరెస్టులను ఆలస్యం చేయడం వంటి చర్యలు బాధితుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయన్నారు. ఇట్టి విషయంపై సోమవారం జిల్లా ఎస్పీని కలిసి జిల్లా దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులు, భూముల ఆక్రమణలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో నిందితుల అరెస్టుల విషయంలో పోలీసుల నిర్లక్ష్యంపై ప్రజాసంఘాల ఐక్యవేదిక ఫిర్యాదు చేసింది. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని, బాధితులకు రక్షణ కల్పించాలని, నిందితులకు సహకరిస్తున్న పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రమేష్, నరేష్, యా దగిరి, హన్మయ్య, వెంకటయ్య, బీములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..

- గ్రామ సమస్యలు తెలుసుకునేందుకే గ్రామసభ
- ఖుదావందు పూర్ సర్పంచ్ మోడే యాదయ్య

**పరిగి జూన్ 9 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఖుదావంద్ పూర్ గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య అన్నారు. సోమవారం పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించి, గ్రామ సమస్యల పై సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో తలెత్తే తాగునీటి కొరత, విధి దీపాల నిర్వహణ, గ్రామ పారిశుద్ధ్యం వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యం, గ్రామ సభ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపడం మా బాధ్యత వేసవికాలంలో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి



చర్యలు తీసుకోవాలి. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించగా, వాటిని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు



సర్పంచ్ తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంలో ప్రజల సూచనలు, సహకారం అవసరమని సర్పంచ్ యాదయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు వ్యవసాయ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి సంధ్య రాణి, ఉపసర్పంచ్ నర్సింలు, వార్డ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు

**పరిగి జూన్ 9 :** సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పరిగి మండలం చిగురాల్ పల్లి, గ్రామం సమీపంలోని కోళ్ల ఫార్మ్, లో పనిచేస్తున్న కార్మికులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని



అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ప్రజలు సహకరించాలి..

- పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- గ్రామసభలో సర్పంచ్ బోయ అశోక్

**కొందుర్గు జూన్ 9 :** గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరిన రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్, సోమవారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొందర్గు మండల ఎంపీడీవో శ్రీరాములు, హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎ డీవో, మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాబోయే వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలందరూ ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తను వేరు చేసి మీ ఇంటి దగ్గరికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు వచ్చినప్పుడు ఆ చెత్తను చెత్త ట్రాక్టర్లో వెయ్యాలని ఎంపీడీవో ప్రజలను కోరారు. ఎప్పటికప్పుడు తడి చెత్త పొడి చెత్త సానిటరీ ప్యాడ్ ఎలక్ట్రికల్ వస్తువులను వేరు చేసి వేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నటు వంటి ఓటర్ లిస్ట్ సవరణలో భాగంగా (సర్) ను



అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

**- పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. సర్పంచ్ అశోక్**

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని గ్రామ సర్పంచ్ బోయ అశోక్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామంలో తడి చెత్త -- పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం ద్వారా పరిశుభ్రత పెరుగుతుందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను కోరిన గ్రామ సర్పంచ్ అశోక్, ముఖ్యంగా మహిళలు స్వచ్ఛత కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటే గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రిషికేశ్ రెడ్డి అగ్రికల్చర్ ఏఈ వాసవి గ్రామ జిపిఓ ఆఫీసర్ శేఖర్ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి కార్యదర్శి అరుణ వార్డు సభ్యులు మరాఠీ సురేష్ కాశ యాదయ్య డబ్బు రాకేష్ విద్య సాగర్ సునీత కర్రోళ్ల సరితా ఆశా వర్కర్ మంజుల అంగన్వాడి టీచర్ కాశ మాధవి ఫీల్డ్ అసిస్టెంట్ జంగాయ్య గ్రామస్తులు మల్లేష్ గౌడ్ వడ్ల అశోక్ అశోక్ గౌడ్ షేగా శ్యాంసుందర్ మరాఠీ మల్లేష్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రజలు సహకరించాలి..

- పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి జూన్ 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, లో భాగంగా నిర్వహించే కార్యక్రమంలో పరిగి పట్టణ మున్సిపల్, ను అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకు సహాయపడుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది. పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని ఆమె తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు కూడా తెలుసుకునేందుకు ఎంతో తోడ్పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి..

- సబ్సిడీ విత్తనాలు వెంటనే అందజేయాలి..
- విత్తనాల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పరిగి టౌన్ జూన్ 9 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీ పల్లి విత్తనాలు రైతులకు ఇవ్వకుండా అక్రమంగా దుర్వినియోగానికి పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులను కలిసి వినతి పత్రం అందజేసిన పరిగి మండల బిఆర్ఎస్ నాయకులు, అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సబ్సిడీ విత్తనాలను ఎరువులను రైతులకు సక్రమంగా అందజేయాలని వారు కోరారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్లో రైతులకు ఎరువుల కొరత లేకుండా రైతులకు సరిపడా ఎరువులు అందించే విధంగా సరైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా దుర్వినియోగానికి గురైన పల్లి విత్తనాలపట్ల అన్ని విధాల విచారణ జరిపి వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ లో సైతం సబ్సిడీ విత్తనాల దుర్వినియోగంపై వార్తాపత్రికల్లో రావడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని వారు విమర్శించారు. దుర్వినియోగమైన విత్తనాలపై పాలకులు అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు చంద్రకళ, జాక్ రవికుమార్, మీది గడ్డ శ్రీనివాస్, వార్ల రవింద్ర, తాహెర్ అలీ, శశాంక్ రెడ్డి, నరేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎదిరే కృష్ణ, సేవియా నాయక్, మంగు సంతోష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై దాడి నీతి మాలిన చర్య

- బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే



**నవాబ్ పేట్ జూన్ 9 :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం గ్రామాలలో క్షీణించిన లా అండ్ ఆర్డర్, అమాయక ప్రజలపై దాడులు చేస్తూ రెచ్చిపోతున్న కాంగ్రెస్ గుండాలు, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలి. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం మూలమాడ గ్రామంలో గడిచిన సర్పంచ్ ఎలక్షన్లలో తమకు సహకరించలేదని కక్ష పెంచుకొని అనవసరంగా గొడవ సృష్టించి, బీఆర్ఎస్ పార్టీ సభ్యులను చితకబాదిన కాంగ్రెస్ గుండాలు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పార్టీ నాయకులతో కలిసి సోమవారం మూలమాడ గ్రామానికి వెళ్లి బాధితులు ప్రస్తుత సర్పంచ్ మామ మాజీ సర్పంచ్ అయిన సుభాన్ రెడ్డి, ఆయన అనుచరుడైన కిష్టయ్య, ఆయన భార్యలను వారి కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో తమకు మద్దతు తెలుపలేదని కక్ష పెంచుకున్న కాంగ్రెస్ గుండాలు కొందరు వయసులో పెద్దవారని కూడా చూడకుండా దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అంటూ సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ క్షీణించింది అని అన్నారు. ఇట్టి విషయంపై పోలీసులు వెంటనే దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాగేందర్ గౌడ్, శుభ ప్రద్ పటేల్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన భారత్





**భారత్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన అఫ్ఘనిస్థాన్..**

**ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో భారీ విజయం!**

**భారత స్పిన్‌కు అఫ్ఘాన్ ఆటగాళ్లు కాకావికాలం**

**తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్**

**రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ప్యాకప్**

**ఏడు వికెట్లతో సత్తాచాటిన మానవ్ సుతార్**

**నిప్పులు చెరిగిన కుల్దీప్, వాషింగ్టన్ సుందర్**

ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో అఫ్ఘనిస్థాన్ జట్టు చిత్తు చిత్తుగా ఓడింది. తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయిన అఫ్ఘన్.. రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ముగించింది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 564/8 పరుగులు చేయడంతో.. ఈ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టెస్టుతో డెబ్యూ చేసిన మానవ్ సుతార్ ఓవరాల్‌గా ఏడు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు. భారత్ – అఫ్ఘనిస్థాన్ మధ్య జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. మూడు రోజుల్లో ముగిసిన ఈ టెస్టులో టీమిండియా ఆధిపత్య ధోరణి ప్రదర్శించింది. ఆరంభం నుంచి ఏకపక్షంగా సాగిన ఈ టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ షిప్ 2025 –27లో టీమిండియాకు ఈ విజయం చాలా సపోర్ట్ ఇవ్వనుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ టెస్టులో మూడో రోజు అఫ్ఘనిస్థాన్ రెండుసార్లు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 113/5తో మూడో రోజు ఆట మొదలుపెట్టిన అఫ్ఘనిస్థాన్.. మొదటి సెషన్‌లోనే 152 పరుగులకే ఆలౌట్ అయింది. ఫాలో ఆన్ ప్రారంభించిన అఫ్ఘనిస్థాన్ లంచ్ బ్రేక్‌కి ముందు ఎలాంటి వికెట్లు కోల్పోలేదు. లంచ్ బ్రేక్ తర్వాత టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ తొలి వికెట్ తీసుకోగా.. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూ కట్టించాడు. ఓపెనర్ సెడికుల్లా అటల్ క్రీజులో ఉన్నంత సేపు కొంచెం పోరాడిన అఫ్ఘనిస్థాన్ ఆ తర్వాత నుంచి కుప్పకూలింది. దాంతో మూడో రోజు ఆట మిగిలుండగానే అఫ్ఘనిస్థాన్ కేవలం 112 పరుగులకే ఆలౌట్ అయింది. అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెడికుల్లా అటల్ 42, రహ్మానుల్లా గుర్బాజ్ 24, రహ్మత్ షా 13 పరుగులు చేయగా.. మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ బాట పట్టారు. భారత బౌలర్లలో సుందర్ 4, కుల్దీప్ 3, మానవ్ సుతార్ 1, సిరాజ్ 1 వికెట్ పడగొట్టారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 127 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి డిక్లేర్ ఇచ్చింది. కేఎల్ రాహుల్ 100, శుభ్‌మన్ గిల్ 126, సాయి సుదర్శన్ 81, రిషభ్ పంత్ 81, వాషింగ్టన్ సుందర్ 52 పరుగులు చేశాడు. ఈ టెస్టుతో ఎంట్రీ ఇచ్చిన యువ స్పిన్నర్ మానవ్ సుతార్ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు, రెండో ఇన్నింగ్స్ ఒకటి ఓవరాల్‌గా ఏడు వికెట్లు పడగొట్టి రికార్డు సృష్టించాడు. 412 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అఫ్గానిస్థాన్ 35.5 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ సెదిఖుల్లా అటల్(80 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42), రెహ్మానుల్లా గుర్బాజ్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వాషింగ్టన్ సుందర్(3/30), కుల్దీప్ యాదవ్(4/36) అఫ్గాన్ పతనాన్ని శాసించారు. మానవ్ సుతార్‌కు ఒక వికెట్ దక్కింది. గాయంతో షరాఫుద్దిన్ అష్రఫ్ బ్యాటింగ్‌కు రాలేదు. 14 పరుగుల వ్యవధిలోనే అఫ్గాన్ చివరి 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం. భారత బౌలర్లలో మానవ్ సుతార్(6/33) 6 వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించగా.. ప్రసిధ్ కృష్ణ(3/37) మూడు వికెట్లతో సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్(1/21) ఒక వికెట్ దక్కింది. భారత్‌కు 412 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. టెస్ట్ క్రికెట్ అనుభవలేమి అఫ్గాన్ కొంపముంచింది. అఫ్గాన్ బ్యాటింగ్ వైఫల్యంతో మూడో రోజు ఆటలో రెండున్నర సెషన్ల ఆట మాత్రమే సాధ్యమైంది. స్కోర్లు:భారత్ తొలి ఇన్నింగ్స్ – 564–8 డిక్లేర్డ్అఫ్గానిస్థాన్ తొలి ఇన్నింగ్స్ – 152– 10అఫ్గానిస్థాన్ రెండో ఇన్నింగ్స్ – 112 – 10భారత్ సాధించిన అతిపెద్ద ఇన్నింగ్స్ విజయాలు: ఇన్నింగ్స్ 300 పరుగులు జం ఆఫ్గానిస్థాన్– ముల్లాన్ పూర్, 2026లిఇన్నింగ్స్ 272 పరుగులు జం వెస్టిండీస్– రాజ్‌కోట్, 2018ఇన్నింగ్స్ 262 పరుగులు జం ఆఫ్గానిస్థాన్– బెంగళూరు, 2018ఇన్నింగ్స్ 239 పరుగులు జం బంగ్లాదేశ్– మీర్పూర్, 2007 ఇన్నింగ్స్ 239 పరుగులు జం శ్రీలంక– నాగ్‌పూర్, 2017

## బౌలర్లు అలసిపోకపోవడంతోనే ఫాలో ఆన్ ఆడించాం

**• టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**



తమ బౌలర్లు అలసిపోకపోవడంతోనే అఫ్గానిస్థాన్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ప్రస్తుతం భారత టెస్ట్ టీమ్ సంధి దశలో ఉందని, పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ విభాగంలో మార్పులు ఉంటాయని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన గిల్.. ఇది సంపూర్ణ విజయమని తెలిపాడు. 'ఇది ఒక సంపూర్ణమైన విజయం. మూడు విభాగాల్లో రాణించాం. అందుకే ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చింది. వాతావరణం చాలా వేడిగా ఉంది. లంచ్‌కు ముందు లేదా మొదటి డ్రింక్స్ విరామం తర్వాతే వారిని ఆలౌట్ చేస్తే.. మా బౌలర్లు అలసిపోకుండా ఉన్నారో లేదో చూసి ఫాలో–ఆన్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఒకవేళ అలా కాకపోతే.. మేం ఒక రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసి.. చివర్లో అఫ్గాన్‌కు బ్యాటింగ్ అప్పగించాలని అనుకున్నాం. కానీ మాకు వేగంగా వికెట్లు దక్కాయి. దాంతో మ్యాచ్‌పై పట్టు సాధించాం. అలాగే మా ఫాస్ట్ బౌలర్లు బౌలింగ్ చేసిన తీరు కూడా అద్భుతం. మేం ఫాలో–ఆన్ ఇచ్చినప్పుడు సిరాజ్ కీలకమైన వికెట్ అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్రసిద్ధ్ మూడు ముఖ్యమైన వికెట్లు తీశాడు.మానవ్ సుతార్, వాషింగ్టన్, కుల్దీప్‌ల నైపుణ్యం, నాణ్యతపై మాకు ఎలాంటి సందేహం లేదు. కానీ ఎక్కువ ఓవర్లు వేయించి వారికి తగి అనుభవం దక్కేలా చూశాం. ఇలాంటి పిచ్‌లపై బ్యాటర్లను ఎలా బోల్తా కొట్టించాలి, పేస్‌ను ఎలా మారుస్తూ ఉండాలి, వేర్వేరు ఏరియాల్లో బ్యాటర్లను ఎలా పరీక్షించాలి అనే విషయాలను తెలుసుకోవడం ముఖ్యం.ఇది యువ జట్టు. ట్రాన్సిషన్ దశలో ఉంది. కాబట్టి జట్టులో మార్పులు ఉంటాయి. అయితే పరిస్థితులు, వేదికలతో సంబంధం లేకుండా ముందుగా బ్యాటింగ్ చేసినప్పుడు బోర్డుపై 350 పరుగులు ఉంచడానికి ప్రయత్నించాలి. ఎక్కడైనా సరే 20 వికెట్లు తీయగలరనే నమ్మకం మా బౌలింగ్ గ్రూప్‌పై ఉంది.

## టెస్ట్ క్రికెట్‌లో అనుభవం లేకపోవడంతోనే ఓటమి

**- అఫ్గానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ వ్యాఖ్యలు**

టెస్ట్ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేకపోవడంతోనే ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నామని అఫ్గానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ అన్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించిందని అభినందనలు తెలిపాడు. మానవ్ సుతార్ అద్భుతమైన బౌలింగ్‌కు చేతులెత్తేసామని, పిచ్ కూడా మారిందని, స్కోర్ బోర్డు ఒత్తిడి కూడా తమ పతనాన్ని శాసించిందని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హష్మతుల్లా..ఓడినా సానుకూల అంశాలు ఉన్నాయని చెప్పాడు.'భారత్‌కు నా అభినందనలు. ఇది మాకు ఒక కఠినమైన రోజు. కఠినమైన మ్యాచ్. మ్యాచ్ ఆరంభం నుంచే మేం వెనుకపడ్డాం. మా బౌలింగ్‌లో క్రమశిక్షణ లేదు. ఆరంభం నుంచే భారత్ ఆధిపత్యం చెలాయించింది. నిజం చెప్పాలంటే.. మాకు ఈ ఫార్మాట్‌లో అంతగా అనుభవం లేదు. ఈ మ్యాచ్ నుంచి మేం చాలా నేర్చుకున్నాం.ఎందుకంటే మాకు ఈ ఫార్మాట్ ఆడేందుకు తగినన్ని అవకాశాలు లభించవు. కానీ తమ సొంత పరిస్థితులలో ఆడేటప్పుడు ఇండియా చాలా కఠినమైన జట్టు అని అందరికీ తెలుసు. అయితే మాకు చాలా పాఠాలు లభించాయి. ఈ ఓటమి నుంచి మేము నేర్చుకుంటాం. పరిస్థితులు మరింత కఠినంగా మారినప్పుడు.. ఒత్తిడిలో ఎలా ఆడాలో ఈ మ్యాచ్ మాకు నేర్పించింది. ఈ మ్యాచ్‌లో ఓడినా మాకు కొన్ని సానుకూల అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా సలీమ్ అద్భుతంగా రాణించాడు. గాయం నుంచి కోలుకొని రీఎంట్రీలోనే సత్తా చాటాడు. అలాగే బ్యాటింగ్‌లో రహమత్ తొలి ఇన్నింగ్స్‌లో చాలా బాగా ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో సెదిక్ పర్వాలేదనిపించాడు. మానవ్ సుతార్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు.



## ముందింది ఫిఫా వరల్డ్ కప్ సంగ్రామం

**• జూన్ 11 నుంచి జులై 19 వరకు టోర్నీ • 48 జట్లు, 104 మ్యాచ్‌లతో ఫిఫా వరల్డ్ కప్ • అమెరికా, మెక్సికో, కెనడా దేశాల్లో ఫిఫా సందడి • 39 రోజులు ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ పండుగ**

ఫుట్‌బాల్ ప్రేమికుల కలల వేదిక, ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన క్రీడా సంబరం ఫీఫా ప్రపంచకప్ మరోసారి సరికొత్త రికార్డులతో మన ముందుకురాబోతోంది. 2026లో జరగబోయే ఈ టోర్నమెంట్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఫుట్‌బాల్ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం. ఇప్పటి వరకు మనం చూసిన ప్రపంచ కప్‌ల కంటే ఇది భిన్నంగా, భారీగా ఉండబోతోంది. ప్రపంచకప్ ఎందుకు ప్రత్యకమైందో తెలుసుకోవాలంటే ముందుగా దాని పరిమాణాన్ని చూడాలి. గతంలో 32 జట్లు మాత్రమే టోర్నీలో పాల్గొనేవి. కానీ ఈసారి ఏకంగా 48 జట్లు ట్రోఫీ కోసం పోటీ పడబోతున్నాయి. జట్ల సంఖ్య పెరగడంతో మ్యాచ్‌ల సంఖ్య కూడా 104కు చేరుకుంది. ఇది ఫుట్‌బాల్ ప్రపంచంలో అతి పెద్ద, సుదీర్ఘమైన టోర్నమెంట్‌గా నిలవనుంది. సుమారు 39 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులను ఈ టోర్నీ ఉర్రూతలూగించనుంది. ఈ మెగా టోర్నీకి ఉత్తర అమెరికా ఖండంలోని మూడు దేశాలు కెనడా, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. జూన్ 11న మెక్సికో సిటీలోని ప్రతిష్టాత్మకమైన మెక్సికో సిటీ స్టేడియంలో ఘనంగా ప్రారంభంకానుంది. ఆతిథ్య దేశం మెక్సికో తన సొంత గడ్డపై స్థానిక అభిమానుల కేరింత మధ్య తొలి మ్యాచ్ ఆడనుంది. జులై 19న న్యూయార్క్–న్యూజెర్సీ స్టేడియంలో ప్రపంచ విజేత ఎవరో తేలిపోనుంది. ఫుట్‌బాల్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఫిఫా జట్ల సంఖ్యను పెంచింది. దీని వల్ల మరిన్ని దేశాలకు ప్రపంచ క్ వేదికపై తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుంది. ఈ క్రమంలోనే కేప్ వెర్దే, కురాకో, జోర్డాన్, ఉజ్బెకిస్తాన్ వంటి దేశాలు తొలిసారిగా ప్రపంచకప్ బరిలోకి దిగుతున్నాయి. ఇది ఆయా దేశాల్లో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి గొప్ప ఊతాన్ని ఇస్తుంది. మొత్తం 48 జట్లను 12 గ్రూపులుగా విభజించారు. ఇవి ఏ నుంచి ఎల్ వరకు ఉన్నాయి. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. ప్రతి జట్టు తన గ్రూపులోని మిగిలిన మూడు జట్లతో తలపడుతుంది. గతంలో ఉన్న 8 గ్రూపుల స్థానంలో ఇప్పుడు 12 గ్రూపులను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. ప్రతి గ్రూప్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా నాకౌట్ దశకు చేరుకుంటాయి. వీరితోపాటు, 12 గ్రూపుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 8 మూడవ స్థాన జట్లు కూడా నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీని వల్ల మొదటిసారిగా ప్రపంచకప్‌లో రౌండ్ ఆఫ్ 32 అనే కొత్త దశను ప్రవేశ పెట్టారు. అంటే టైటిల్ గెలవాలంటే ఒక జట్టు గతంలో లాగా 7 మ్యాచ్‌లు కాకుండా, ఈసారి 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.

## గెలుపే నా టార్గెట్..

**నా కెప్టెన్సీ నాదే.. ఎవరి మాట నేను వినను**

**ముంబై స్ట్రీట్ క్రికెట్ నుంచి చాలా నేర్చుకున్నా..**

**టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**



ఇండియా టీ20 టీమ్ కొత్త కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ అఫీషియల్ గా అనౌన్స్ అయ్యాడు. సెలెక్షన్ కమిటీ మీటింగ్ లో 31 ఏళ్ల అయ్యర్ ను ఈ పొజిషన్ కు ఎంపిక చేశారు. మార్చి నెలలో ఇండియాకు టీ20 వరల్డ్ కప్ అందించి సక్సెస్ ఫుల్ గా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో అయ్యర్ బాధ్యతలు తీసుకోబోతున్నాడు. ఈ కొత్త రెస్పాన్సిబిలిటీ పై శ్రేయాస్ అయ్యర్ స్పందిస్తూ, కెప్టెన్ అయ్యాను కదా అని తన పర్సనాలిటీ ని మార్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఎవరి నీడలోనో ఉండటానికి తాను ఇష్టపడనని, ముంబై లో కఠినమైన క్రికెట్ ఎన్విరాన్ మెంట్ లో పెరిగిన పాత శ్రేయాస్ లాగే ఉంటానని స్పష్టం చేశాడు. ముంబై లో పెరగడం వల్ల చిన్నప్పటి నుంచి ఛాలెంజ్ లను ఫేస్ చేయడం అలవాట అయిందని అయ్యర్ ఒక ఈవెంట్ లో గుర్తు చేసుకున్నాడు. అక్కడ క్రికెట్ క్రేజ్ చాలా ఎక్కువని, స్ట్రీట్ లో ఆడే ప్రతి చిన్న పిల్లాడు ముంబై టీమ్ కు ఆడాలని కలలు కంటాడని చెప్పాడు. అటువంటి హై కాంపిటీషన్ నుంచి రావడం వల్లే తన మైండ్ సెట్ ఎప్పుడూ గెలవడం పైనే ఉంటుందని తెలిపాడు. ప్రతి మ్యాచ్ లో గెలవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం తన అలవాటని, ఈ కంపిటీటివ్ నేచరే తనను ఈ స్టేజ్ కి తీసుకొచ్చిందని అన్నాడు. ఇప్పుడు వచ్చిన కెప్టెన్సీ ఒక గ్రేట్ ఛాలెంజ్ అని, దీన్ని లీడ్ చేయడానికి తాను రెడీగా ఉన్నానని హింట్ ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ కు కెప్టెన్సీ ఇవ్వడం పై బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యాడు. అయ్యర్ బాగా పర్ఫార్మ్ చేశాడని, ఈ కెప్టెన్సీ రోల్ కు అతడు వంద పర్సెంట్ అర్హుడని ప్రశంసించాడు. అలాగే సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్సీ నుంచి తీసేయడం అన్యాయం ఏమీ కాదని, సెలెక్టర్లు టీమ్ ఫ్యూచర్ ను దృష్టిలో ఉంచుకొని ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నారని గంగూలీ వ్యాఖ్యానించాడు.

కొత్త కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ కు ఐర్లాండ్ టూర్ ఫస్ట్ అసైన్ మెంట్ కాబోతోంది. అక్కడ ఇండియా టూ టీ20 మ్యాచ్ లు ఆడనుంది. అయ్యర్ డిసెంబర్ 2023 లో తన లాస్ట్ టీ20 మ్యాచ్ ఆడాడు, ఆ తర్వాత ఫామ్ కోల్పోయి టీమ్ లో ప్లేస్ పోగొట్టుకున్నాడు. ఇప్పుడు మళ్లీ మిడిల్ ఆర్డర్ లో సూర్యకుమార్ యాదవ్ కు లైక్–టు–లైక్ రీప్లేస్ మెంట్ గా టీమ్ లోకి వచ్చి డైరెక్ట్ గా కెప్టెన్ సీటును దక్కించుకోవడం విశేషం.

# యశ్ 'టాక్సిక్' నుంచి స్పెషల్ వీడియో..

## దర్శకురాలి ప్రతిభకు ఫిదా అవుతున్న ఫ్యాన్స్

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తాజాగా ఈ చిత్ర దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఒక ప్రత్యేకమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియోను విడుదల చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



ఈ బీటీఎస్ వీడియోలో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తనదైన శైలిలో చిత్రాన్ని ఎలా తెరకెక్కిస్తున్నారో చూపించారు. భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నప్పుడు ఆమె కమాండింగ్ ప్రెజెన్స్, నటీనటుల నుంచి నటనను రాబట్టుకుంటున్న తీరుతో పాటు భారీ సిబ్బందిని ఎంతో నమ్మకంతో, కచ్చితత్వంతో నడిపిస్తున్న విధానం ఆకట్టుకుంటోంది. ఈ వీడియోతో పాటు, "ప్రతి షాట్ ప్రత్యేకంగా ఉండటం వెనుక, సంభాషణల కన్నా మౌనమే ఎక్కువ చెప్పడం వెనుక ఆమె ఉన్నారు! హ్యాపీ బర్త్‌డే గీతూ మోహన్‌దాస్" అంటూ చిత్ర బృందం ఒక సందేశాన్ని జోడించింది. ఈ వీడియో కేవలం మేకింగ్ విజువల్స్ మాత్రమే కాకుండా సినిమా ఎంత భారీ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటోందో కూడా తెలియజేస్తోంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇంతటి భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు డైరెక్ట్ చేయడం చాలా అరుదు. గీతూ మోహన్‌దాస్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఈ ప్రాజెక్టును ముందుండి నడిపిస్తూ, సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న విషయంలోనూ పాలుపంచుకుంటున్నారు.

'టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' పేరుతో వస్తున్న ఈ సినిమాలో యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, రుక్మిణీ వసంత్, తారా సుతారియా వంటి ప్రముఖ తారలు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కాగా, ఇటీవలే 'సినిమాకాన్' ఈవెంట్‌లో ఈ చిత్రానికి గ్లోబల్ డిస్ట్రిబ్యూటర్ల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో సినిమాను మరింత విస్తృతంగా అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసేందుకు వీలుగా రిలీజ్ డేట్‌ను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.





# అభిమానులతో కలసి పెద్దిని వీక్షించిన రామ్‌చరణ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన నటించిన 'పెద్ది' చిత్రాన్ని ఆదివారం రాత్రి చిత్రబృందం, అభిమానులతో కలిసి వీక్షించారు. సినిమాకు వస్తున్న స్పందన, పలు సన్నివేశాలకు ప్రేక్షకులు కనెక్ట్ అయిన తీరును గమనించిన ఆయన ఒకింత భావోద్వేగానికి లోనై కంట తడిపెట్టుకున్నారు. కొన్ని సన్నివేశాలకు ఆడియన్స్ రియాక్ట్ అయిన తీరు చూసి ఆనందించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.236 కోట్లు కలెక్ట్ చేసింది. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర అభిమానులు హవా కొనసాగగా, వీకెండ్ నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. మరో పక్క జాన్వీకపూర్ పోషించిన పాత్రపై ట్రోలింగ్ జరగగా దర్శకుడు క్షమాపణ చెప్పి అభ్యంతరకర సన్నివేశాలను తొలగిస్తామని తెలిపారు.

# 'సింగ్ గీతం'.. 20 ఏళ్లప్పుడు విన్న కథ, 70 ఏళ్లకు చూస్తున్నా: కమల్ హాసన్



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందిన వెరైటీ కథా చిత్రం 'సింగ్ గీతం'. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్లపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండెపుడి ప్రధాన పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, చెన్నైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరై, దర్శకుడు సింగీతంతో తనకున్న అనుబంధాన్ని, ఆయన ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ, "మాయాబజార్ నుంచి ఇప్పటి సింగ్ గీతం వరకు సింగీతం గారిలో మార్పు లేదు. సినిమా ఆయనతోనే ఉంది. ఇది చాలా అరుదు. నాకు 20 ఏళ్లు ఉన్నప్పుడు ఆయనతో పనిచేయడం మొదలుపెట్టాను. ఆయన సినిమాకు నిర్మాతగా, సహాయ దర్శకుడిగా కూడా పనిచేశాను. చాలా ఏళ్ల క్రితం ఆయన నాకు రెండు కథలు చెప్పారు. ఒకటి 'పుష్పక విమానం'గా వచ్చింది. ఇప్పుడు రెండో కథ 'సింగ్ గీతం'గా రాబోతోంది. అప్పుడు నాకు 20 ఏళ్లు, ఇప్పుడు 70. ఇన్నాళ్లకు ఆ సినిమాను చూడబోతున్నాను. కొన్ని ఆలోచనలు, కథలు టైమ్‌లెస్‌గా ఉంటాయి. సింగీతం గారి కథలు అలాంటివే" అని అన్నారు. సింగీతంతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకుంటూ, "పుష్పక విమానం సినిమాను ఫైవ్‌స్టార్ హోటల్‌లో, పూర్తిగా ఏసీలో తీశామని గర్వంగా చెప్పుకుంటాం. అలాగే 'ముంబై ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని కూడా ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. సింగీతం గారు ఇప్పటి జెన్జీ కంటే ముందుంటారు. ఆయనకు సహాయ దర్శకుడిగా ఉండటానికి నేను ఇప్పటికీ ఇష్టపడతాను. 'సింగ్ గీతం' సినిమాను నేనే నిర్మించిన భావన కలుగుతోంది. ఇది రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మించి ఉంటే బాగుండేదని అనిపించే చిత్రాల్లో ఒకటి. మూడు నెలల ముందే చెప్పి ఉంటే, నేను కూడా యూనిట్‌లో భాగమై ఉండేవాడిని" అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. సినిమా పట్ల ప్యాషన్ ఉండాలని చెబుతూ, "సినిమా అనేది ప్యాషన్‌తో చేయాల్సిన పని. అలా చేస్తేనే పుష్పక విమానం లాంటి ఊహించని విజయాలు వస్తాయి. ఆ ప్యాషన్‌ను మనం సింగీతం గారి నుంచి నేర్చుకోవాలి. ఈ సినిమాను అంత ప్యాషన్‌తో నిర్మిస్తున్న వైజయంతి మూవీస్, స్వప్న గారికి ధన్యవాదాలు. 'సింగీతం' గారి పేరును చాలామంది 'సంగీతం' అని తప్పుగా పలుకుతారు. కానీ ఈ సినిమాతో ఆ కన్ఫ్యూజన్ పోతుంది. ఇకపై అందరూ 'సింగీతం' అనే సరిగ్గా పిలుస్తారు" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ముగించారు

# అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?: డింపుల్ హయతి ఆవేదన

మనకు మంచి సినిమాలు, మెరుగైన అనుభవాలు అవసరమని పిలుపు టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శకనిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్ కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



"ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు.


మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది.

దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు.

# బాలకృష్ణపై భోలా బాలయ్య గీతం విడుదల




పని చేసేవాళ్లని ప్రపంచం ఇష్టపడుతుంది. పని చేయడమన్నా, సమాజ సేవ అన్నా బాలకృష్ణకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఆయన అభిమానులు ఆ విషయాన్నే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తుండడం అభినందనీయం అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో భోళా బాలయ్య... పాట ఆవిష్కరణ వేడుక జరిగింది. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆయన వ్యక్తిత్వంపై రూపొందిన గీతమిది. పాట విడుదల అనంతరం బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'తెరపై మంచి చేసే హీరోని చూసి వెళ్లిపోవడం కాదు. ఆయన చేసిన ఆ మంచిని స్ఫూర్తిగా తీసుకోవాలి. బాలకృష్ణ అభిమానులు ఆ దిశగానే సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలకృష్ణ అంటే ఏమిటో నేను ఇప్పటికే సినిమాలతో చూపించా. ఆయన అభిమానులు ఏటా పుట్టినరోజు వేడుకని ఓ పండుగలా చేసుకుంటారు. భోళా బాలయ్య పాట చాలా బాగుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు అనంతపురం జగన్, గీత రచయిత దివాకర్ అమిలినేని, గాయకుడు కరీముల్లా, సంగీత దర్శకుడు ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.




# జీ కి దక్కిన వృషకర్మ శాటిలైట్ హక్కులు ?

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రామాయణంలో భాగం కావడం అదృష్టం: కాజల్

సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com